Bhavani Publication Trust
https://prajatheerpudaily.com

# ప్రజాతీర్పు
The people's Verdict
తెలుగు జాతీయ దినపత్రిక

రిపోర్టర్లు కావలెను
అధునాతన సాంకేతికతతో..
ఎప్పటి వార్తలు అప్పుడు అందించేందేందుకు
మీ ముందుకు వచ్చిన
ప్రజా టెలివిజన్
యూట్యూబ్ చానల్‌లో పని చేయుటకు
రిపోర్టర్లు కావలెను. ఎలాంటి టార్గెట్లు ఉండవు.
నిత్యనూతనంగా వార్తలు, లైవ్‌లు అందించడమే మీ పని..
సంప్రదించండి: 8309979541, 9494659622
PRAJA TELEVISION
The People's Favour
మా యూట్యూబ్ చానల్‌ను
సపోర్ట్ చేయండి
8309979541
ప్రజా టెలివిజన్
తాజా వార్తలు, అప్‌డేట్,
లైవ్ ప్రోగ్రామ్‌ల కోసం లైక్, షేర్, సబ్‌స్క్రైబ్

సంపుటి : 26 | సంచిక : 200 | హైదరాబాద్ | శనివారం 13 జూన్ 2026 | పేజీలు : 8 | వెల : రూ. 1/-
Cerculated From : KARIMNGAR, HYDERABAD, WARAGAL, RANGAREDDY, MAHABOOBNAGAR, THIRUPATI, GUNTUR, KURNOOL, ANATAPUR, VISAKAPATNAM, CHENNAI, BANGALOOOR



## డీల్ కుదిరింది!

### త్వరలో అమెరికా, ఇరాన్ మధ్య ఒప్పందం ఖరారు

సంతకాలు కాగానే హోర్ముజ్ ఓపెన్: ట్రంప్

డీల్‌తో ఇజ్రాయెల్‌కు సంబంధం లేదు: ప్రధాని బెంజమిన్

ట్రంప్ ప్రకటనను కొట్టిపారేసిన ఇరాన్

భారత నౌకలపై దాడులను మేమే అడ్డుకున్నామన్న ట్రంప్

వాషింగ్టన్, జూన్ 12: ఇరాన్‌తో గొప్ప డీల్ కుదిరిందని అమెరికా అధ్యక్షుడు డొనాల్ ట్రంప్ అన్నారు. ఇరాన్‌కు ఎప్పటికీ అణ్వాయుధం ఉండకూడదనేదే డీల్‌కు సంబంధించి డాక్యుమెంట్లను ఫైనలైజ్ చేసే ప్రక్రియలో ఉన్నామని వెల్లడించారు. మరికొన్ని రోజుల్లో డీల్ ఒప్పందంపై సంతకాలు చేస్తామని, సంతకాలైన తక్షణమే హోర్ముజ్ జలసంధి తెరుచుకుంటుందని

- మిగతా 2వ పేజీలో



రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ ముఖ్యమంత్రి అయినా.. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రధాని నరేంద్రమోదీ వద్ద కూడా మంచి మార్కులు కొట్టేస్తున్నారు. రాష్ట్ర ప్రయోజనాలే లక్ష్యంగా కేంద్రంతో ఘర్షణాత్మక వైఖరితో కాకుండా నిధులు.. ప్రాజెక్టుల సాధనలో వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నారు. పాత తప్పులు పునరావృతం కాంకుండా ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో, కేంద్ర ప్రభుత్వ పెద్దలతో రాజకీయాలను పక్కన పెట్టి పరిపాలనా పరంగా అత్యంత స్మార్ట్‌గా, సానుకూలంగా వ్యవహరిస్తూ తనదైన శైలిలో దూసుకుపోతున్నారు.

# రేవంత్ చాణక్యం!

### ప్రధానితో వ్యూహాత్మక అడుగులు.. మోదీని ఆకట్టుకున్న విజన్ డాక్యుమెంట్

### రాష్ట్ర ప్రయోజనాలే లక్ష్యంగా ముందుకు..

రంగారెడ్డి, జూన్ 12 (ప్రజాతీర్పు ప్రతినిధి)

న్యూఢిల్లీలో జరిగిన 11వ నీతి ఆయోగ్ గవర్నింగ్ కౌన్సిల్ సమావేశం వేదికగా రేవంత్ రెడ్డి ప్రదర్శించిన చొరవ, చాణక్యం రాజకీయ వర్గాలను విశేషంగా ఆకట్టుకున్నాయి. ప్రధాని మోదీ ప్రతిష్టాత్మకంగా భావించే వికసిత్ భారత్ 2047 లక్ష్యానికి అనుగుణంగా.. తెలంగాణను 2034 నాటికి 1 ట్రిలియన్ డాలర్ ఎకానమీగా, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మారుస్తామంటూ రేవంత్ ప్రవేశపెట్టిన తెలంగాణ రైజింగ్ విజన్ డాక్యుమెంట్ కచ్చితంగా మోదీని ఆకట్టుకునేలా ఉంది. దేశ ఆర్థిక చోదక శక్తులుగా ఉన్న ఢిల్లీ, ముంబై, కోల్‌కతా, చెన్నై, బెంగళూరు, హైదరాబాద్ నగరాల అభివృద్ధి కోసం ప్రధాని సారథ్యంలో 'ఎమ్–6 టాస్క్ ఫోర్స్' ఏర్పాటు చేయాలని, ఒక్కో నగరానికి లక్ష కోట్ల చొప్పున 6 లక్షల కోట్ల ప్రత్యేక నిధిని కేటాయించాలని ఆయన ఇచ్చిన వినూత్న ప్రతిపాదన రేవంత్ జాతీయ స్థాయి ఆలోచనా విధానానికి అద్దం పడుతోంది. సాధారణంగా కాంగ్రెస్ ముఖ్యమంత్రులు అంటే.. ప్రధాని మోదీని కలిసినా, పొగిడినా ఢిల్లీలోని తమ పార్టీ హైకమాండ్‌కు కోపం వస్తుందేమో, తమ కుర్చీకి ముప్పు వస్తుందేమో అని వెనకడుగు వేస్తుంటారు. కానీ రేవంత్ రెడ్డి మాత్రం అలాంటి పాతకాలపు మొహమాటాలు, సంకోచాలను పూర్తిగా పక్కన పెట్టేశారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా నీతి ఆయోగ్ సమావేశం ముగిసిన వెంటనే ప్రధాని మోదీతో విడిగా భేటీ అయిన రేవంత్ రెడ్డి.. హైదరాబాద్ మెట్రో ఫేజ్–2, రీజినల్ రింగ్ రోడ్ , మూసీ పునరుజ్జీవనం, పాలమూరు–రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి జాతీయ హోదా వంటి కీలక ప్రాజెక్టులపై చర్చించారు. గతంలో హైదరాబాద్ వేదికగా ప్రధానితో వేదిక పంచుకున్నప్పుడు కూడా గుజరాత్ మోడల్ తరహాలోనే తెలంగాణ మోడల్‌ను ఆశీర్వదించాలని కోరి మోదీతో శభాష్

- మిగతా 2వ పేజీలో



## బీఆర్ఎస్‌కు అధికార పక్షమే

### సీఎం రేవంత్ ఎమ్మెల్యేగా కూడా గెలవడు

ఇప్పుడున్న చాలదని నెలకు 5కోట్లతో కొత్త హెలికాప్టర్ కొంటుండు

100 కోట్లతో క్యాంప్ ఆఫీస్..

రైతుబంధుకు, రీయింబర్స్‌మెంట్‌కు మాత్రం నిధులు ఉండవా!

కాంగ్రెస్ పోవాలి, కేసీఆర్ రావాన్నది ప్రజల మాట

మాజీ మంత్రి హరీశ్‌రావు

జమ్మికుంట, జూన్ 12 (ప్రజాతీర్పు)

బీఆర్ఎస్ పార్టీకి ప్రతిపక్ష హోదా కూడా రాదని సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతున్నారని, రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ పార్టీ అధికారపక్షంగా

- మిగతా 2వ పేజీలో



## మీనాక్షికి సుప్రీం షాక్

### నామినేషన్ పిటిషన్ కొట్టివేత

ఎన్నికల కమిషన్‌ను ఆశ్రయించాలన్న ధర్మాసనం

బీజేపీ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసింది: మీనాక్షినటరాజన్

ఇదంతా ప్రధాని మోదీ ఆదేశాలతోనే..: మల్లికార్జున ఖర్గే

న్యూఢిల్లీ, జూన్ 12: తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జీ మీనాక్షి నటరాజన్‌కు సుప్రీంకోర్టులో షాక్ తగిలింది. రాజ్యసభ నామినేషన్‌ను తిరస్కరించారని ఆమె వేసుకున్న పిటిషన్‌ను అత్యున్నత న్యాయస్థానం శుక్రవారం కొట్టివేసింది. ఈ విషయంలో తాము జోక్యం చేసుకోలేమని తేల్చిచెప్పింది. అయితే ఎన్నికల కమిషన్‌ను ఆశ్రయించడమే సరైన మార్గమని ధర్మాసనం సూచించింది. బీజేపీ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిందని, ఇక ప్రజాకోర్టులోనే

- మిగతా 2వ పేజీలో

# కిమ్ జాంగ్ ఉన్ బాటలో కాషాయ పార్టీ

### ఢిల్లీలో మీడియాతో చిట్‌చాట్‌లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

ఆయన్ను రోల్‌మోడల్‌గా తీసుకునే బీజేపీ ఓటు, సీటు చోరీలకు పాల్పడుతోంది

మీనాక్షి నటరాజన్ నామినేషన్ తిరస్కరణ ముమ్మాటికీ ఆ పార్టీ కుట్రే

బీజేపీ అధ్యక్షుడు నితిన్ నబీన్, రిటర్నింగ్ అధికారే కుట్రదారులు

ప్రధాని మోదీకి వచ్చే నోటీసులన్నింటినీ అఫిడవిట్‌లో చెబుతున్నారా?

నిధుల కేటాయింపులో వివక్ష పోవాలంటే వచ్చే ఎన్నికల్లో ప్రధానిని మారిస్తే సరి

కిషన్‌రెడ్డి, బీజేపీ ఎంపీలు రాజీనామా చేస్తే తెలంగాణకు ప్రాజెక్టులు వస్తాయి

ఎవరైనా తెలంగాణ ప్రజలకు వ్యతిరేకంగా మాట్లాడితేనే సమస్యలొస్తాయన్న సీఎం

- 2లో



# కాంగ్రెస్‌లో కలహాల కుంపటి!

### మీనాక్షి ఉదంతంతో అధిష్ఠానం ఉలిక్కిపాటు.. తెలంగాణ నుంచే లీక్ అంటున్న బీజేపీ

- పీసీసీ చీఫ్‌పై సీనియర్ నేత ఆడియో క్లిప్
- పదవులు అమ్ముకుంటున్నారని ఆవేదన
- ఆధిపత్య పోరే కారణమా?

హైదరాబాద్, జూన్ 12 (ప్రజాతీర్పు ప్రతినిధి)

కాంగ్రెస్ అంటేనే కలహాలు. పైకి అందరూ కలిసికట్టుగా ఉన్నట్లు కనిపించినా.. అంతర్గతంగా ఒకరి ఎదుగుదలను మరొకరు సహించలేరు. కాళ్లలో కట్టెలు పెట్టే రకం నేతలు ఎందరో అన్న కామెంట్స్ వినిపిస్తూనే ఉంటాయి. తాజాగా చోటు చేసుకున్న రెండు కీలక ఘటనలు మరోసారి కాంగ్రెస్‌లో కలహాలు బహిర్గతం అయ్యాయి. మధ్యప్రదేశ్ రాజ్యసభ ఎన్నికల్లో తెలంగాణ కాం గ్రెస్ ఇన్‌ఛార్జ్ మీనాక్షీ నటరాజన్ నామినేషన్ సాం కేతిక కారణాలతో రద్దయిన వివాదం ఒకటి కాగా, సీనియర్ కాంగ్రెస్ నేత, ప్రభుత్వ విప్ మహ్మద్ షబ్బీర్ మాట్లాడినట్లుగా చెబుతున్న ఒక ఆడియో రికార్డింగ్ సోషల్ మీడియాలో లీక్ కావ డం ఇప్పుడు టీపీసీసీలో ప్రకంపనలు రేకెత్తి స్తోం ది. పార్టీ తెలంగాణ వ్యవహారాల ఇన్‌చార్జి.. టీపీ సీసీ ప్రెసిడెంట్ విషయంలో చోటు చేసుకున్న ఘ టనలు విపక్షాలకు ఆయుధాలుగా మారుతు న్నాయి. తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్ రాజ్యసభ నామినేషన్ తిరస్క రణ జాతీయ కాంగ్రెస్‌ను ఉలిక్కిపడేలా చేసింది. అంతా సజావుగా సాగుతుందను కుంటున్న తరుణంలో ఆమె నామినేషన్ తిరస్కరణ నేపథ్యంలో తెలంగాణలో పార్టీలో అంతర్గత కుమ్ములాలు కారణమనే ఆరోపణలు వినిపిస్తున్నాయి తెలంగాణకు సంబం ధించిన ఒక పాత ప్రైవేట్ కోర్టు కేసు వివరాలను మీనాక్షి తన అఫిడవిట్‌లో దాచారంటూ బీజేపీ అభ్యంతరం వ్యక్తం చేయడం వల్ల ఆమె నామినేషన్ రద్దయిం ది. అయితే, ఇక్కడి ఆశ్చర్యకరమైన విషయం ఏంటంటే.. మధ్యప్రదేశ్ లో పోటీ చేస్తున్న మీనాక్షికి వ్యతిరేకంగా ఆ కోర్టు పత్రాలను, లీగల్ నోటీసులను స్వయంగా తెలంగాణ కాంగ్రెస్‌లోని ఒక వర్గమే శత్రుపక్షానికి చేరవేసిందంటూ బీజేపీ సీనియర్ నేత కైలాష్ విజయ వర్గియా బహిరంగంగా వ్యాఖ్యానించారు. అంటే, సొంత పార్టీ ఇన్‌ఛార్జ్‌ను ఓడించడానికి లేదా దెబ్బ తీయడానికి రాష్ట్ర నేతలే వెన్నుపోటు పొడిచారనే వాదనకు ఇది బలం చేకూరుస్తోంది. ఇక మూడు నెలల క్రితం నాటిదిగా భావిస్తున్న ఓ ఆడియో క్లిప్ టీపీసీసీ చీఫ్ మహేష్‌కుమార్‌కు పార్టీ నేతలకు మధ్య విబేధాలు ఉన్నాయన్న చర్చకు కారణమైంది. ఆ క్లిప్‌లో..

- 2వ పేజీలో





## వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్‌కు మూడో స్థానమే

- రేవంత్ పాలనలో అన్ని వర్గాల్లోనూ అసంతృప్తి
- కేసీఆర్ బస్సు యాత్ర చేస్తారు
- మోదీ 12 ఏళ్ల పాలనలో దేశానికి ఒరిగిందేమీ లేదు
- మీనాక్షి నటరాజన్ నామినేషన్ తిరస్కరణ సరికాదు: కేటీఆర్

హైదరాబాద్: "కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే.. ప్రతి ఇంటికి రూ. 2. 5 లక్షలు ఇస్తామన్నారు. ఒక్క కుటుంబానికైనా వచ్చిందా? రూ. లక్షల కోట్ల భూములమ్మి ఏం చేస్తున్నారో ప్రజలకు చెప్పాలి. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రెండున్నరేళ్ల పాలనలో వైఫల్యాలు, హామీల మోసాలతో రాష్ట్రంలోని అన్నివర్గాల ప్రజలూ తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మూడోస్థానానికే పరిమితమవుతుంది" అని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ధ్వజమెత్తారు. హైదరాబాద్‌లోని నందినగర్ నివాసంలో ఆయన మీడియాతో పలు అంశాలపై ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. "వచ్చే ఎన్నికల్లో ఎలాంటి పొత్తులుండవు. మా గత పాలనపై ప్రజల్లో కొన్ని అంశాల్లో అసంతృప్తి ఉంది. దీనిపై మేము ఆత్మపరిశీలన చేసుకున్నాం. ప్రజలు సూచించిన లోపాలను సరిదిద్దుకొని ముందుకు పోతున్నాం. మా అధినేత కేసీఆర్ బస్సు యాత్ర చేస్తారు. ఎప్పుడనేది ఆయనే నిర్ణయిస్తారు. రానున్న ఎన్నికల్లో విజయం భారాసదే. మీనాక్షి నటరాజన్ నామినేషన్ తిరస్కరణ సరి కాదు. ఈ అంశంలో ఎన్నికల కమిషన్ తప్పు చేసింది. ఝార్ఖండ్‌లో ఇలాంటి

- మిగతా 2వ పేజీలో

# కాంగ్రెస్‌లో కలహాల కుంపటి!

(మొదటి పేజీ తరువాయి)

షబ్బీర్ అలీ పార్టీ అంతర్గత పోకడలపై, ముఖ్యంగా ప్రస్తుతం పార్టీ బాధ్యతలు చూస్తున్న పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ వ్యవహరిస్తున్న తీరుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. పార్టీలో పదవులను అమ్ముకుంటున్నారని, లూప్‌హోల్స్‌ను వాడుకుంటూ ఇతర ప్రయోజనాలను డిమాండ్ చేస్తున్నారనే అర్థం వచ్చేలా అందులోని వ్యాఖ్యలు ఉన్నాయి. కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు డబ్బు ఇస్తే కొనుక్కోగలిగే పార్టీగా మారిపోయింది అని దశాబ్దాల కాలంగా పార్టీని నమ్ముకున్న ఒక సీనియర్ నేత నోట రావడం కేవలం ఒక వ్యక్తిగత అసంతృప్తి మాత్రమే కాదు.. పార్టీలో అంతర్గతంగా నివురు గప్పిన నిప్పులా ఉన్న తీవ్ర అసమ్మతికి ఇది నిదర్శనమని విపక్షాలు ఆరోపిస్తున్నాయి.

ఈ రెండు పరిణామాలను కలిపి చూస్తే తెలంగాణ కాంగ్రెస్‌లో గ్రూపు రాజకీయాలు ఏ స్థాయికి చేరాయో అర్థం చేసుకోవచ్చు. కాంగ్రెస్ సాంప్రదాయక బలహీనత అయిన సొంత పార్టీ నేతలే కాళ్లు లాగడం అనేది అధికారంలో ఉన్నప్పుడుకూడా మారలేదని ఈ సంఘటనలు నిరూపిస్తున్నాయి. పీసీసీ చీఫ్‌పై వ్యతిరేక ప్రచారం ఒకవైపు, నియోజకవర్గాల్లో స్థానిక నేతల మధ్య టికెట్లు, పదవుల లొల్లి మరోవైపు పార్టీ క్యాడర్‌ను అయోమయంలో పడేస్తోంది. ఒకరిపై ఒకరు నిఘా పెట్టుకుంటూ, ఫోన్ కాల్స్ రికార్డ్ చేసుకుని లీక్ చేసే స్థాయికి దిగజారడం పార్టీ క్రమశిక్షణను ప్రశ్నిస్తోంది. తెలంగాణ కాంగ్రెస్‌కు ఇప్పుడు బయట ఉన్న విపక్షాల కంటే లోపల ఉన్న 'సొంత శత్రువుల' నుంచే ఎక్కువ ప్రమాదం పొంచి ఉంది. అధికారంలో ఉన్నాం కదా అనే ధీమాతో అంతర్గత కుమ్ములాటలను ఇలాగే నిర్లక్ష్యం చేస్తే, అది ప్రభుత్వంపై కూడా ప్రతికూల ప్రభావాన్ని చూపే అవకాశం ఉంది.

# రేవంత్ చాణుక్యం!

(మొదటి పేజీ తరువాయి)

అనిపించుకున్న ట్రాక్ రికార్డు రేవంత్ సొంతం. ఈ స్నేహపూర్వక వైఖరి వెనుక కేవలం రాష్ట్ర ప్రయోజనాలే కాదు, తన సొంత ప్రభుత్వాన్ని కాపాడుకునే బలమైన రాజకీయ వ్యూహం కూడా ఉందనేది బహిరంగ రహస్యం. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీకి ఉన్న స్వల్ప మెజారిటీ కారణంగా, భవిష్యత్తులో బీజేపీ నుంచి ఎలాంటి రాజకీయపరమైన 'ఆపరేషన్లు' జరగకుండా చూసుకోవడానికి, కేంద్ర దర్యాప్తు సంస్థల వేడి తగలకుండా ఉండటానికి ప్రధానితో సత్సంబంధాలు కలిగి ఉండటం రేవంత్‌కు ఒక రక్షణ కవచం లాంటిది. ఢిల్లీ పెద్దలతో శత్రుత్వం కంటే స్నేహమే శ్రేయస్కరమనే ప్రాక్టికల్ పాలిటిక్స్‌ను నమ్ముకున్న రేవంత్ రెడ్డి.. అటు కాంగ్రెస్ పీఠాన్ని కాపాడుకుంటూనే, ఇటు మోదీతో దోస్తీ నడుపుతూ డబుల్ గేమ్ ఆడుతున్నారని అనుకోవచ్చు.

# వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్‌కు మూడో స్థానమే

(మొదటి పేజీ తరువాయి)

నామినేషన్‌ను అప్రూవ్ చేసి.. మీనాక్షిది తిరస్కరించడం తప్పే. ఆమెకు ఇక్కడ సొంత పార్టీ నేతలే వెన్నుపోటు పొడిచారు. ఈ కుట్రకు పాల్పడిన ఆ అంతర్గత ద్రోహులెవరో రాహుల్‌గాంధీ కనుక్కోవాలి. హైదరాబాద్‌లో వర్షాలపై ముఖ్యమంత్రి వ్యాఖ్యలు హాస్యాస్పదం. గత పదేళ్లలో మేము చేసిన ఎస్ఎన్‌డీపీ, ఇతర కార్యక్రమాల వల్లనే కాస్తంత మెరుగైన పరిస్థితి ఉంది. పురపాలక శాఖ మంత్రిగా ముఖ్యమంత్రి విఫలమయ్యారు. హైదరాబాద్ మహానగరాన్ని గాలికి వదిలేసి.. ఫ్యూచర్‌సిటీ గురించి మాట్లాడుతున్నారు. రోడ్ల కింద బావులు తవ్వి.. వరదలు ఆపుతున్నానని ఆయనే చెబుతున్నారు. ఆపితే ఆ ఘనత సీఎందీ? కాలనీలు, రోడ్లను ముంచెత్తితే మాత్రం పాత ప్రభుత్వానిదా? ప్రజలకిచ్చిన హామీలను అమలుచేయకుండా..నిధులు లేవంటున్న ముఖ్యమంత్రి.. తాను మాత్రం రూ.200కోట్లతో భారీ ఎత్తున కోటగోడలు కట్టి.. రాజసౌధాన్ని నిర్మించుకుంటు న్నారు. దీని నిర్మాణానికి ఇచ్చిన జీవోలను రహస్యంగా ఉంచారు. రేవంత్ ప్రభుత్వ పాలనలో రియల్ ఎస్టేట్ రంగం కుప్పకూలింది. లక్షల మంది ఉపాధి కోల్పోయారు. యువతలో నిరాశా నిస్పృహలుంటే.. తిరుగుబాటు తప్పదని గతంలోనే చెప్పాం. ఇప్పుడు కాక్రోచ్ జనతా పార్టీ రూపంలో ఆన్‌లైన్‌లో అదే స్పందన కనిపిస్తుంది. డీలిమిటేషన్‌లో దక్షిణాదికి అన్యాయం జరిగితే ఊరుకోం. ప్రధానిగా మోదీ 12ఏళ్ల పాలనలో దేశానికి ఒరిగిందేమీ లేదు. సింగరేణిలో అవకతవకలపై కిషన్‌రెడ్డి ఎందుకు స్పందించడంలేదో చెప్పాలి? పార్టీ సభ్యత్వ నమోదును డిజిటల్ విధానంలోనే చేపట్టాం. నియోజకవర్గాల వారీగా శిక్షణ కార్యక్రమాలుంటాయి" అని కేటీఆర్ పేర్కొన్నారు.

# డీల్ కుదిరింది!

(మొదటి పేజీ తరువాయి)

స్పష్టం చేశారు. భారత నౌకలపై దాడులు ఇరాన్ పనేనని, వాటిని అమెరికా బలగాలే అడ్డుకున్నాయని ట్రంప్ పేర్కొన్నారు. తాజా శాంతి ఒప్పంద ముసాయిదాలో, ఇరాన్ వద్ద ఉన్న శుద్ధి చేసిన యురేనియం నిల్వల అంశంపై ట్రంప్ కొంత సడలింపు చూపినట్లు అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. అయితే ఈ అంశంపై ఇంకా తుది ఒప్పందం కుదరలేదని, పూర్తి వివరాలు రెండో దశ చర్చల్లో ఖరారు కావాల్సి ఉందని సమాచారం. అమెరికా, ఇరాన్ దేశాల మధ్య గత మూడు నెలలుగా సాగుతున్న ఉద్రిక్తతలకు ముగింపు పలికేలా శాంతి ఒప్పందం దాదాపు పూర్తయిందని అమెరికా అధ్యక్షుడు డొనాల్ ట్రంప్ ప్రకటించారు. వాషింగ్టన్ డీసీలోని వైట్హౌస్ ఓవల్ ఆఫీస్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ సంచలన విషయాలను వెల్లడించారు. రెండు దేశాల మధ్య నెలకొన్న వివాదాలను శాశ్వతంగా పరిష్కరించేందుకు ఒక 'గొప్ప పరిష్కారాన్ని' కనుగొన్నామని, రానున్న కొద్ది రోజుల్లోనే దీనికి సంబంధించిన దౌత్యపరమైన అధికారిక పత్రాల ముగింపు ప్రక్రియ పూర్తవుతుందని ట్రంప్ స్పష్టం చేశారు. ఈ వారాంతంలోనే యూరప్‌లో ఈ ఒప్పందంపై ఇరు దేశాలు అధికారికంగా సంతకాలు చేసే అవకాశం ఉందని ఆయన వెల్లడించారు. ఇరాన్ సుప్రీం లీడర్ కూడా ఈ ఒప్పందాన్ని ఆమోదించారని ట్రంప్ ధ్రువీకరించారు. ఒప్పందంపై సంతకాలు పూర్తి కాగానే ఇరాన్‌పై ఉన్న దిగ్బంధాన్ని అమెరికా తక్షణమే ఎత్తివేస్తుందని, దీనివల్ల చమురు ధరలు భారీగా పడిపోతాయని అంచనా వేస్తున్నట్లు ఆయన చెప్పారు. తాజా చర్చల గురించి ఖతార్, యూఏఈ, సౌదీ అరేబియా, బహ్రెయిన్, కువైట్, పాకిస్థాన్ వంటి మధ్యప్రాచ్య దేశాల నాయకులతో తాను మాట్లాడానని ట్రంప్ బర్ట్ జోన్స్ మద్దతుగా జరిగిన టెలి-ర్యాలీలో ప్రసంగిస్తూ, ట్రంప్‌ప్రకటనను ఆహ్వానించారు. ఇప్పటికే జేడీ వాన్స్ పర్యటనకు అవసరమైన పరికరాలతో నాలుగు సీ-17 విమానాలు ఐరాపాకు ప్రయాణం అయ్యాయి. ఇదిలా ఉండగా, ఇరాన్ మాత్రం తమ శుద్ధి చేసిన యురేనియం దేశ సార్వభౌమాధికారానికి సంబంధించిన అంశమని, దాన్ని విదేశాలకు తరలించే ఒప్పందం ఇప్పటివరకు కుదరలేదని తెలిపింది. ఇరాన్ అధికారులు యురేనియం నిల్వలపై తుది నిర్ణయం భవిష్యత్ అణు చర్చల్లోనే తీసుకుంటామని చెబుతున్నారు. ఈ ఒప్పందం నేపథ్యంలో మరోవైపు ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు కీలక వ్యాఖ్యలు చేశారు. వాషింగ్టన్, టెహ్రాన్ మధ్య కుదిరే ఏ తుది ఒప్పందంలోనైనా ఇరాన్ తన వద్ద పోగుచేసుకున్న సుసంపన్న యురేనియం నిల్వలను తొలగించడం, క్షిపణి ఉత్పత్తులపై పరిమితులు విధించడం వంటి అంశాలు ఉంటాయని ట్రంప్ తనకు హామీ ఇచ్చారని తెలిపారు. ఈ డీల్‌లో ఇజ్రాయెల్ భాగం కాదని స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో ట్రంప్ ప్రకటించిన శాంతి ప్రణాళిక అమల్లోకి వస్తే, హోర్ముజ్ జలసంధి పునఃప్రారంభం, ఆంక్షల సడలింపు, అణు చర్చలు కొనసాగింపు వంటి కీలక పరిణామాలు చోటుచేసుకునే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు.

### భారత్ నౌకలపై దాడులను అడ్డుకున్నాం: ట్రంప్

భారత నౌకలపై డ్రోన్ దాడి చేసినందుకు ఇరాన్‌ను అమెరికా అధ్యక్షుడు డొనాల్ ట్రంప్ శుక్రవారం నిందించారు. ఒమన్ తీరంలో భారతీయులు ఉన్న నౌకలపై ఇటీవల దాడులు జరగడాన్ని ట్రంప్ ఖండించారు. ఈ దాడులు చేసింది ఇరాన్ అని ఆరోపించిన ఆయన, అమెరికా బలగాలే వాటిని అడ్డుకున్నాయని పేర్కొన్నారు. భారత నౌకలపై దాడులు ఏ మాత్రం సమర్థనీయం కాదంటూ ట్రూత్ సోల్‌మీడియాలో పోస్టు పపెట్టారు.

# బీఆర్ఎస్‌కు అధికార పక్షమే

(మొదటి పేజీ తరువాయి)

పాలన కొనసాగిస్తుందని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి ఎమ్మెల్యేగా కూడా గెలవరని జోస్యం చెప్పారు. ఇప్పు దున్న హెలికాప్టర్ చాలదని నెలకు 5 కోట్ల ఖర్చుతో సీఎం రేవంత్ కొత్త హెలికాప్టర్ కొంటున్నాడని, ఫుట్‌బాల్ ఆటలకు, అందాల పోటీలకు వందల కోట్లు ఖర్చు పెట్టారని కానీ తెలంగాణ విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లించడానికి, రైతుబంధు ఇవ్వడా నికి డబ్బులు ఉండవా అని నిలదీశారు. జూబ్లీహిల్స్‌లో ఆయనకున్న ప్యాలెస్ సరిపోదని 100 కోట్లతో ఇంకో క్యాంప్ ఆఫీస్ కట్టారని విమర్శించారు. కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ నియోజకవర్గం జమ్మికుంటలో శుక్రవారం నిర్వహించిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో హరీశ్‌రావు మాట్లాడుతూ.. రాష్ట్రంలో రేవంత్‌రెడ్డి హిట్లర్ పాలన కొనసాగిస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ పోవాలి, కేసీఆర్ రావాలి అనేది ప్రజల మాట అని చెప్పారు. కేసీఆర్ పాలనలో రైతులకు 24గంటల కరెంటు, రైతుబంధు రైతు బీమా వంటి అనేక పథకాలను అందిస్తే, నేడు కాంగ్రెస్ పాలనలో 11గంటలు కూడా కరెంట్ వస్తలేదని, పథకాలు అమలు కావడం లేదన్నారు. రైతులకు రైతుబంధు, రైతుబీమా, విద్యార్థులకు ఫీజు రీయింబర్స్ మెంట్ ఇవ్వకుండా సీఎం రేవంత్‌రెడ్డి ఫుట్‌బాల్, అందాల పోటీలకు కోట్లు ఖర్చు పెడుతున్నారని విమర్శించారు. ఇప్పుడున్న హెలికాప్టర్ చాలదన్నట్టు నెలకు 5 కోట్ల ఖర్చుతో సీఎం రేవంత్ కొత్త హెలికాప్టర్ కొంటున్నాడని చెప్పారు. ప్రజలకు కాంగ్రెస్ పాలన తీరు అర్థమయిందని, రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు కాంగ్రెస్ పోవాలి.. కేసీఆర్ రావాలి అంటున్నారని చెప్పారు. బీఆర్ఎస్ పార్టీకి ప్రతిపక్ష హోదా కూడా రాదని సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతున్నారని, రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ పార్టీ అధికారపక్షంగా పాలన కొనసాగిస్తుందన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి ఎమ్మెల్యేగా కూడా గెలవరని జోస్యం చెప్పారు. కేసీఆర్ సీఎం అయిన వెంటనే హు జూరాబాద్ నియోజకవర్గానికి ప్రత్యేక ప్యాకేజీ తెచ్చుకొని అభివృద్ధి చేస్తామన్నారు. కష్ట కాలంలో పార్టీ కోసం పనిచేస్తున్న ప్రతి కార్యకర్తకు అండగా ఉంటామని, కార్యకర్తలు ఐక్యత గా పనిచేయాలని పిలుపునిచ్చారు. 2004 నుంచి ఇప్పటివరకు ఒక్క ఉపఎన్నిక తప్ప ఏ ఎన్నిక వచ్చినా గులాబీజెండా ఎగిరిందన్నారు.

### హామీలను విస్మరించారు

కేసీఆర్ రైతుబంధు, రైతుబీమా, కల్యాణ లక్ష్మి, ఆసరా పింఛన్లు, కేసీఆర్ కిట్ లాంటి ఎన్నో పథకాలను తెస్తే రేవంత్‌రెడ్డి ప్రజల్లో లేనిపోని ఆశలు కల్పించి అధికారంలోకి వచ్చి, హామీలను విస్మరించారని హరీశ్‌రావు పేర్కొన్నారు. కృతజ్ఞతకు, ఆశకు జరిగిన పోరాటంలో రేవంత్‌రెడ్డి పెట్టిన ఆశల వలయంలో ప్రజలు చిక్కుకున్నారని అభిప్రాయ పడ్డారు. ప్రస్తుతం రైతు వ్యతిరేక పార్టీగా కాంగ్రెస్‌కు ముద్రపడిందని, ఆ పార్టీకి ప్రజలు ఓటు వేసే పరిస్థితి లేదన్నారు. కేసీఆర్ హయాంలో కరోనా వచ్చినా రైతుబంధు ఆగలేదని, 11 సార్లు 74 వేల కోట్ల రూపాయలను రైతుల ఖాతాల్లో వేసిన దేశంలోనే ఒకే ఒక్క నాయకుడు కేసీఆర్ అని గుర్తు చేశారు. రేవంత్‌రెడ్డి వచ్చాక రైతు బంధు మొత్తం ఎగ్గొట్టాడని, ఈసారి 2 ఎకరాలకే ఇచ్చారని పేర్కొన్నారు. 20 వేల కోట్ల రైతుబంధు ఎగ్గొట్టి రుణమాఫీ చేశామంటూ అబద్ధాలు చెపుతున్నారని దుయ్యబట్టారు.

రైతుబీమా బంద్ అయ్యిందని, ఎల్ఐసీకి బీమా సొమ్ము కాంగ్రెస్ చెల్లించడం లేదన్నారు. రేవంత్‌రెడ్డి పాలనలో రైతులకు ఎరువుల కష్టాలు మొదలయ్యాయని చెప్పారు. తరుగు లేకుండా వడ్లు కొంటలేరని ఆరోపించారు. రైతు డిస్కం పేరిట 24 గంటల కరెంట్‌కు రేవంత్‌రెడ్డి ఉరేస్తున్నాడని విమర్శించారు. రైతు డిస్కం అమలు లోకి వస్తే ఇప్పుడొచ్చే 11 గంటలు కూడా రైతులకు కరెంట్ రాదని, 5, 6 గంటలు మాత్రమే వస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు.

### 100 కోట్లతో సీఎం రేవంత్ క్యాంప్ ఆఫీస్

విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ ఎగ్గొట్టారని, వృద్ధులకు రూ.4 వేల పెన్షన్ ఇస్తానని మోసం చేశారని, రూ.2500 ఇస్తానని మహిళలను సీఎం రేవంత్‌రెడ్డి మోసం చేశారని హరీశ్‌రావు విమర్శించారు. జూబ్లీహిల్స్‌లో ఆయనకున్న ప్యాలెస్ సరిపోదని 100 కోట్లతో ఇంకో క్యాంప్ ఆఫీస్ కట్టారని ఆరోపించారు. ఫ్యూచర్ సిటీ అని పెట్టి అక్కడ మరో 100 కోట్లతో క్యాంప్ ఆఫీస్ కట్టారని విమర్శించారు. రేవంత్ హిట్లర్ పాలనను అంతం చేయడానికి ప్రజలు కంకణం కట్టుకున్నారని చెప్పారు. దేశంలో సీఎంలు ఓడిపోయే ట్రెండ్ నడుస్తున్నదని, బెంగాల్, తమిళనాడులో అదే జరిగిందని తెలంగాణలోనూ అదే రిపీట్ అవుతుందని జోస్యం చెప్పారు. కాగా హుజూర్‌నగర్‌లో డంపింగ్ యార్డ్ సమస్య వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో బీఆర్ఎస్ తరపున గళమెత్తుతామని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండున్నర ఏళ్లు అయినా ఇప్పటి వరకు మేడిగడ్డ మరమ్మతులు చేపట్టలేనద్నారు. రాష్ట్రంలో వాయు కాలుష్యం లాగా రేవంత్‌రెడ్డి బూతులతో ధ్వని కాలుష్యం నడుస్తున్నదని ఎద్దేవా చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి జీవన్‌రెడ్డి, హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే సతీష్ బాబు, కరీంనగర్ అధ్యక్షుడు జీవి రామకృష్ణ, మాజీ కార్పొరేషన్ చైర్మన్లు గెల్లు శ్రీనివాస్, ఎర్రోళ్ల శ్రీనివాస్, బండ శ్రీనివాస్, మాజీ సహకార సంఘం రాష్ట్ర అధ్యక్షుడు తక్కళ్లపల్లి రాజేశ్వరరావు పాల్గొన్నారు.

# కిమ్ బాటలో కాషాయ పార్టీ

## ఢిల్లీలో మీడియాతో చిట్‌చాట్‌లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

- ఆయన్ను రోల్‌మోడల్‌గా తీసుకునే బీజేపీ ఓటు, సీటు చోరీలకు పాల్పడుతోంది
- మీనాక్షి నటరాజన్ నామినేషన్ తిరస్కరణ ముమ్మాటికీ ఆ పార్టీ కుట్రే
- బీజేపీ అధ్యక్షుడు నితిన్ నబీన్, రిటర్నింగ్ అధికారే కుట్రదారులు
- ప్రధాని మోదీకి వచ్చే నోటీసులన్నింటినీ అఫిడవిట్‌లో చెబుతున్నారా?
- నిధుల కేటాయింపులో వివక్ష పోవాలంటే వచ్చే ఎన్నికల్లో ప్రధానిని మారిస్తే సరి
- కిషన్‌రెడ్డి, బీజేపీ ఎంపీలు రాజీనామా చేస్తే తెలంగాణకు ప్రాజెక్టులు వస్తాయి
- ఎవరైనా తెలంగాణ ప్రజలకు వ్యతిరేకంగా మాట్లాడితేనే సమస్యలొస్తాయన్న సీఎం



న్యూఢిల్లీ: ఉత్తర కొరియా నియంత కిమ్ జాంగ్ ఉన్ బాటలోనే బీజేపీ పయనిస్తోందని, ఆయన్ను రోల్‌మోడల్‌గా తీసుకునే ఓటు చోరీ--సీటు చోరీలకు పాల్పడుతోందని ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి విమర్శించారు. మధ్యప్రదేశ్ నుంచి కాంగ్రెస్ రాజ్యసభ అభ్యర్థిగా పోటీ చేసిన మీనాక్షి నటరాజన్‌పై ఎలాంటి క్రిమినల్ కేసులు లేకున్నా, ఊహాజనిత కేసును చూపెట్టి ఆమె నామినేషన్ పత్రాన్ని తిరస్కరించడం ముమ్మాటికీ బీజేపీ కుట్రేనని అన్నారు. బీజేపీ అధ్యక్షుడు నితిన్ నబీన్, స్థానిక రిటర్నింగ్ ఆఫీసర్లే కుట్రదారులని ఆరోపించారు. ప్రైవేటు ఫిర్యాదులపై ఇచ్చే నోటీసులన్నింటినీ ప్రధాని నరేంద్ర మోదీ తన ఎన్నికల అఫిడవిట్‌లో చూపెడుతున్నారా? అని ప్రశ్నించారు. నీతిఆయోగ్ సమావేశంలో పాల్గొనేందుకు ఢిల్లీకి వచ్చిన రేవంత్‌రెడ్డి శుక్రవారం మీడియాతో పలు అంశాలపై చిట్‌చాట్ చేశారు.

### ఉత్తర కొరియాలో ఓట్లన్నీ కిమ్‌కే..

'ఇన్నాళ్లూ బీజేపీకి గాడ్సే ఆదర్శం అనుకున్నాం. గాంధేయవాదులకీ, గాడ్సే వారసులకీ యుద్ధం జరుగుతోందని భావించాం. కానీ బీజేపీ ఇప్పుడు కిమ్ జాంగ్‌ను ఆదర్శంగా తీసుకుంటోంది. ఉత్తర కొరియాలో ఎన్నికల్లో ఒకే పార్టీ పోటీ చేస్తుంది. ఓట్లన్నీ ఆ పార్టీ నేత కిమ్ జాంగ్‌కే పడతాయి. ఆయనే అధ్యక్షునిగా ఎన్నిక అవుతారు. అదే మాదిరి బీజేపీ ఓట్లు, సీట్లు అన్నీ తమకే దక్కేలా కుట్రలు చేస్తోంది. మీనాక్షి విషయంలోనూ అదే చేసి చూపించింది.

### బలం లేకుండా మూడో అభ్యర్థిని పెట్టారు

మధ్యప్రదేశ్ ఎన్నికల్లో తగినంత సంఖ్యాబలం లేకుండా మూడో అభ్యర్థిని పోటీలో పెట్టడం వెనుకే పెద్ద కుట్ర ఉంది. అక్కడ బీజేపీకి గెలిచేంత బలమే లేదు. అయినా అభ్యర్థిని పోటీలో పెట్టారు. మీనాక్షి నామినేషన్ వేశాక కుట్రలకు తెరలేపారు. వాస్తవానికి ఆమెపై ఎలాంటి క్రిమినల్ కేసులు నమోదు కాలేదు. తెలంగాణలో ఆమెపై ఎలాంటి కేసులు లేవు. ఓ ప్రైవేటు ఫిర్యాదుకు సంబంధించిన విషయంలో ఆమెకు సమన్లు మాత్రమే జారీ అయ్యాయి.

2023లో ఇద్దరి మధ్యలో జరిగిన వివాదంతో మీనాక్షికి సంబంధం లేదు. అయినప్పటికీ రిటర్నింగ్ ఆఫీసర్ ఒక పార్టీకి కార్యకర్తలా వ్యవహరించి నామినేషన్ తిరస్కరించారు. బీజేపీ అధ్యక్షుడు నితిన్ నబిన్, రిటర్నింగ్ ఆఫీసర్ ఇద్దరూ కుట్రదారులే. బీజేపీ టాప్ నేతలే దీనికి వ్యూహరచన చేశారు. కేసే లేనప్పుడు తెలంగాణ నుంచి ఈ వివరాలు ఎవరు బీజేపీ నేతలకు అందించారన్న దానిపై ప్రత్యేకంగా విచారణ అక్కర్లేదు..'అని సీఎం అన్నారు.

### కేటీఆర్ చెప్పినట్లుగా కిషన్‌రెడ్డి ఆడుతున్నారు..

'తెలంగాణకు ప్రాజెక్టులు ఇవ్వొద్దని కిషన్‌రెడ్డి ప్రతి కేంద్రమంత్రినీ కలిసి చెబుతున్నారు. రాష్ట్రానికి రావాల్సిన ప్రాజెక్టులు తానే నిలిపివేయించానని బీఆర్ఎస్ మాజీమంత్రి కేటీఆర్ అంటున్నారు. కేటీఆర్ చెప్పినట్లుగా కిషన్‌రెడ్డి ఆడుతున్నారు. ఐఆర్ఎఫ్‌సీకి లోన్ ఎందుకు ఇవ్వడంలేదు? 30వ తేదీన రావాల్సిన ఆ డబ్బులు ఎందుకు ఇవ్వడంలేదు? ఆర్ఆర్ఆర్ లో 320 కిలోమీటర్ల టెండర్ల ప్రక్రియ ఎందుకు ఆలస్యం అవుతోంది? మహారాష్ట్రలో బీజేపీ ప్రభుత్వమే ఉంది. కిషన్‌రెడ్డి కేంద్రమంత్రిగా సీఎం ఫడ్నవీస్‌తో మాట్లాడి 1,500 ఎకరాలు తెలంగాణకు ఇప్పించలేరా? రాష్ట్ర ప్రాజెక్టులకు నిధులపై ప్రధానికి కిషన్‌రెడ్డి ఎన్ని లేఖలు రాశారో చెప్పాలి.

### కేబినెట్ భేటీకి రానని చెప్పాలి..

మేము అడుగుతున్న మెట్రో, మూసీ ప్రక్షాళన ప్రాజెక్టులు కిషన్‌రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోనే ఉన్నాయి. వీటిపై ఆయన ప్రధాని మోదీని కేబినెట్‌లో ఎందుకు అడగడం లేదు? ఈ సమస్యలన్నీ పరిష్కరించే వరకు మంత్రివర్గ సమావేశానికి హాజరుకానని కిషన్‌రెడ్డి చెప్పాలి. లేదంటే కిషన్‌రెడ్డి సహా..రాష్ట్రానికి చెందిన మొత్తం 8మంది ఎంపీలు తమ పదవులకు రాజీనామా చేస్తే తెలంగాణ ప్రాజెక్టులు పరిగెత్తుకుంటూ వస్తాయి. మెట్రో వస్తే మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్‌కు పేరు వస్తుందని కిషన్‌రెడ్డి ఆపుతున్నారు..'అని రేవంత్ ఆరోపించారు.

### నిధుల కేటాయింపుల్లో వివక్ష

'బీజేపీయేతర పాలిత రాష్ట్రాలకు నిధుల కేటాయింపు విషయంలో వివక్ష ఉంది. ఈ వివక్ష పోవాలంటే వచ్చే ఎన్నికల్లో ప్రధానిని మారిస్తే సరిపోతుంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి పనిచేస్తేనే దేశం ముందుకెళుతుంది. రాష్ట్రం కోరుతున్న ట్రిపుల్ ఆర్, రీజనల్ రింగ్‌రోడ్డు, ఐఐఎం, మెట్రోలకు ఇప్పటికైనా కేంద్రం నిధులిచ్చి సహకరించాలి.

### జూలైలో మహారాష్ట్రతో చర్చలు..

గోదావరి జలాల వినియోగం, తుమ్మిడిహెట్టి బరాజ్ నిర్మాణంపై వచ్చే నెలలో మహారాష్ట్రతో చర్చలుంటాయి. నీతిఆయోగ్ సమావేశం సందర్భంగా దీనిపై ఫడ్నవీస్‌తో మాట్లాడా. వచ్చే నెలలో దీనిపై చర్చిద్దామని చెప్పారు. పోలవరం ప్రాజెక్టు కోసం తెలంగాణలోని 7 మండలాలను ఆంధ్రప్రదేశ్‌కు అప్పగించిన కేంద్ర ప్రభుత్వం, తుమ్మిడిహెట్టి బరాజ్ నిర్మాణానికి 1,500 ఎకరాలు ఇప్పించలేదా?

### హిట్లర్ వ్యాఖ్యలకు వక్రభాష్యం..

రాష్ట్ర కేబినెట్ పునరవ్యవస్థీకరణపై ఎలాంటి చర్చలు జరగలేదు. మంత్రి పదవులపై ఎవరైనా పార్టీ పెద్దలను కలవొచ్చు.. ఏదైనా అడగొచ్చు. బుద్ధి ఉన్నోడు ఎవడూ హిట్లర్‌ను ఆదర్శంగా తీసుకోడు. ప్రజాస్వామ్యబద్ధంగా పాలన చేసే నేతలు ఎవరైనా ఆయన రోల్‌మోడల్ అని చెప్పరు. నా వ్యాఖ్యలను మీడియా వక్రీకరించింది..'అని సీఎం విమర్శించారు.

### వైఎస్ జగన్ సభలకు అనుమతిస్తున్నారా?

'తెలంగాణకు ఎవరైనా రావొచ్చు..మాట్లాడొచ్చు..పోటీ చేయొచ్చు. కానీ రాష్ట్ర ప్రజలకు వ్యతిరేకంగా మాట్లాడినప్పుడు మాత్రమే సమస్యలు వస్తాయి. ఏవైనా శాంతి భద్రతల సమస్యలు వస్తాయని భావిస్తే పోలీసులు అనుమతులు ఇవ్వరు. పవన్ కల్యాణ్ సభ విషయంలో అక్కడి పరిస్థితులను బట్టి సమస్యలు వస్తాయనే అనుమతులు ఇవ్వలేదు. ఆంధ్రప్రదేశ్‌లో వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సభలకు అనుమతులు ఇస్తున్నారా? శాంతిభద్రతల సమస్యలున్నాయని సభలను తిరస్కరించట్లేదా?. ఇప్పటికి ఎన్ని సభలను అడ్డుకున్నారో వైఎస్ జగన్‌ను అడిగితే ఆయనే జాబితా ఇస్తారు..'అని రేవంత్ అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శక్రవారం ఉదయం లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్‌గ్యాంధీతో భేటీ అయ్యారు. మీనాక్షి నటరాజన్ విషయంలో బీజేపీ వ్యవహరించిన తీరుపై వీరిద్దరూ చర్చించుకున్నారు. బీజేపీ తీరును ప్రజాక్షేత్రంలో ఎండగట్టాలని ఈ సందర్భంగా రాహుల్ సూచించినట్లు తెలిసింది.



# మీనాక్షికి సుప్రీం షాక్

(మొదటి పేజీ తరువాయి)

తేల్చుకుంటానని మీనాక్షినటరాజన్ అన్నారు. ఇదంతా ప్రధాని మోదీ ఆదేశాలతోనే.. జరిగిందని కాంగ్రెస్ జాతీయాధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆరోపించారు. మినాక్షి పిటిషన్ తిరస్కరణతో రాష్ట్రపతి భవన్‌కు కాంగ్రెస్ నేతలు వెళ్లేందుకు యత్నించగా, వారిని పోలీసులు అరెస్ట్ చేశారు. మీనాక్షినటరాజన్ పిటిషన్‌ను ద్విసభ్య ధర్మాసనం న్యాయ మూర్తులు జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా, జస్టిస్ అతుల్ ఎస్.చందూర్కర్లు విచారించారు. నటరాజన్ తరఫున సీనియర్ న్యాయవాది అభిషేక్ మనుసింఘ్వీ వాదనలు వినిపించారు. కేవలం సమన్లు మాత్రమే జారీ అయ్యాయని, క్రిమినల్ కేసులు కూడా ఆమెపై లేవన్నారు. రాజ్యాంగం లోని ఆర్టికల్ 329 ఎన్నికల ప్రక్రియలో న్యాయస్థానాల జోక్యాన్ని పరిమితం చేస్తుందని న్యాయమూర్తులు పేర్కొన్నారు. అందువల్ల, ఈ విషయంలో సుప్రీంకోర్టు రిట్ పిటిషన్‌ను స్వీకరించలేదన్నారు. ఈ నిర్ణయాన్ని ఆమె వ్యతిరేకిస్తే, ఎన్నికల పిటిషన్ దాఖలు చేయాలని సూచించింది. నామినేషన్ రద్దు చేయాలన్న నిర్ణయం సరైనదా? కాదా? అనే దానిపై కోర్టు వ్యాఖ్యానించలేదని స్పష్టం చేసింది. రిటర్నింగ్ అధికారి నామినేషన్‌ను తిరస్కరిస్తే దానిపై ఎన్నికల కమిషన్‌ను ఆశ్రయిం చడమే సరైన మార్గమని తెలిపింది. ఈ పిటిషన్ విచారణకు అర్హత లేదని కొట్టివేసింది. సుప్రీంకోర్టు తీర్పు అనంతరం ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన మీడియా సమావేశంలో మీనాక్షి నటరాజన్ మాట్లాడారు. తనకు ఒకే లీగల్ నోటీసు వచ్చిందన్నారు. అందుకు సంబంధించిన వివరాలను ఈసీఐ మెమోరాండంలో అందించానని చెప్పారు. కోర్టు దాన్ని పరిగణనలోకి తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఫారం 26లో ప్రైవేట్ ఫిర్యాదుల గురించిన సమాచారం కోసం కాలమ్ లేదని ఉంటే సమాచారాన్ని అందించి ఉండేవాళ్లమని మీనాక్షి పేర్కొన్నారు. ప్రజాకోర్టులో ఈ అంశాన్ని తేల్చుకుంటానన్నారు. బీజేపీ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ జాతీయాధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే మాట్లాడుతూ.. మీనాక్షి నటరాజన్ రాజ్యసభ నామినేషన్‌ను తిరస్కరించడం చట్టానికి, ప్రజాస్వామ్యానికి వ్యతిరేకమని అన్నారు. ప్రధాని మోదీ ఆదేశాలతోనే ఇలా జరిగిందన్నారు. మోదీ ప్రజాస్వా మ్యాన్ని, కాంగ్రెస్‌ను మట్టుబెట్టాలని చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్ఎస్ఎస్‌కు చెందిన వారిని అత్యున్నత పదవుల్లో నియమించుకొని మోదీ కాంగ్రెస్‌పార్టీని భూస్థాపితం చేయాలని భావిస్తున్నారని ఆరోపించారు. బీజేపీ రాజ్యసభ అభ్యర్థి పరిమిల్ నాథ్వానీకి మాత్రం పూర్తి సమయం కేటాయించి, ఫారమ్‌లో తప్పొప్పులను సరిదిద్దారని, కాంగ్రెస్ అభ్యర్థి మీనాక్షి విషయంలో అలా జరగలేదని నేరుగా నామినేషన్‌ను తిరస్కరించడం బీజేపీ కుట్రే అని మల్లిఖార్జున ఖర్గే ఆగ్రహం వ్యక్తంచేశారు. కాగా ఈ చర్యను వ్యతిరేకిస్తూ మధ్యప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు పెద్ద ఎత్తున ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌కు పాదయాత్రగా వెళ్లేందుకు ప్రయత్నించారు. వారిని పోలీసులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా స్వల్ప ఉద్రిక్తతలు చోటు చేసుకోగా, పోలీసులు స్వల్ప బలప్రయోగం చేశారు. మధ్యప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షు డు జితు పట్వారీ సహా పలువురిని అదుపులోకి తీసుకున్నారు. అనంతరం సొంతపూచీకత్తుపై వారిని విడుదల చేశారు.

# విద్య అభివృద్ధికి ప్రభుత్వం కృషి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**(వి వెంకటేష్ ప్రజాతీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్) జూన్ 12**



ప్రభుత్వ విద్యా సంస్థలను బలోపేతం చేస్తూ విద్యార్థులకు సకల సదుపాయాలతో కూడిన నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని తాండూర్ మండల కేంద్రంలో విద్య, సంక్షేమ మౌలిక వసతుల అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిబా పూలే వసతి గృహ నిర్మాణానికి బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్, బెల్లంపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం వినోద్, మండల తహసిల్దార్ జ్యోత్స్న, మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాస్, మహాత్మ జ్యోతిబాపూలే ఆర్ సి ఓ బాల భాస్కర్ లతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని ప్రభుత్వ పాఠశాలలలో త్రాగునీరు, విద్యుత్, ప్రహరీ గోడ, మూత్రశాలలు ఇతర పూర్తి సౌకర్యాలు కల్పించి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ క్రమంలో తాండూర్ మండలంలో 1 కోటి 95 లక్షల రూపాయల ఎస్ డి ఎఫ్ నిధుల అంచనా వ్యయంతో మహాత్మ జ్యోతిబాపూలే వసతి గృహ నిర్మాణం చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలలలో విద్యార్థినీ విద్యార్థులకు బ్రేక్ ఫాస్ట్, మధ్యాహ్న భోజనాన్ని మెనూ ప్రకారం అందించడం జరుగుతుందని తెలిపారు. విద్యా సంవత్సరం ప్రారంభం రోజునే పాఠ్యపుస్తకాలు, ఏకరూప దుస్తులు అందించడం జరుగుతుందని, ప్రభుత్వ పాఠశాలలను విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం బెల్లంపల్లి పట్టణంలోని రామ్ నగర్ ప్రాంతంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల అదనపు తరగతి గదులను జిల్లా కలెక్టర్, బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్, బెల్లంపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం వినోద్, బెల్లంపల్లి మున్సిపల్ కమిషనర్ రమేష్, మున్సిపల్ చైర్ పర్సన్ దావ స్వాతి, మండల విద్యాధికారి లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్య, సంక్షేమ మౌలిక వసతుల అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో 13 లక్షల 50 వేల రూపాయల సమగ్ర శిక్ష అంచనా నిధులతో పాఠశాల అదనపు తరగతి గదులు నిర్మించడం జరిగిందని తెలిపారు. గదుల నిర్మాణ పనులను వేగవంతం చేసి విద్యా సంవత్సరం ప్రారంభంలోగా పూర్తి చేసేందుకు అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. విద్యా వ్యవస్థలో ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



## దివ్యాంగుల వైద్యానికి ఆర్థిక సహాయం

- రూ. 50 వేల చెక్కు అందించిన జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

**(పాష సయ్యద్, ప్రజాతీర్పు వేములవాడ) జూన్ 12**

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలం దేశాయిపల్లి గ్రామానికి చెందిన కళ్యాణం కొమురవ్వకు నలుగురు పిల్లలు,వారిలో ఇద్దరు దివ్యాంగులు దివ్యాంగురాలైన సాగరిక, దివ్యాంగుడైన వేణు అనారోగ్యానికి గురయ్యారు. వారికి ప్రభుత్వ, ప్రైవేటు హాస్పిటల్లో వైద్యం చేయించారు.కొమురవ్వ భర్త గల్ఫ్ కు వెళ్లి అక్కడే మరణించారు. ఆమెకు ఎలాంటి ఆస్తిపాస్తులు లేకపోవడంతో జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ను కలిసి తమ ఇబ్బందులను విన్నవించారు. పిల్లలను చూసుకోవడం కోసం తాను ఇంటికే పరిమితమై పోయినది. కూలి పనులకు సైతం కూడా వెళ్లలేని పరిస్థితుల్లో ఉన్నారు. జిల్లా కలెక్టర్ తక్షణం స్పందించి జిల్లా సంక్షేమ అధికారితో విచారణ చేయించి వారికి వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయం అందించాలని ఆదేశించారు. దీంతో వారికి జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో శుక్రవారం రూ.50 వేల చెక్కును అందజేశారు. భవిష్యత్తులో వారికి అవసరమైన సహాయ సహకారాలు అందించాలని జిల్లా సంక్షేమ అధికారి పీ లక్ష్మీరాజం ను జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. తమ పిల్లలకు ఆర్థిక సహాయం అందించిన జిల్లా కలెక్టర్ కు కొమురవ్వ కృతజ్ఞతలు తెలియజేశారు.



## వేములవాడ పట్టణంలో పారిశుద్ధ్య పరిస్థితులపై మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు ఆకస్మిక తనిఖీ

**(పాష సయ్యద్, ప్రజాతీర్పు వేములవాడ) జూన్ 12:**

వేములవాడ పట్టణంలో పారిశుద్ధ్య నిర్వహణ, డ్రైనేజీ వ్యవస్థ, అక్రమ చెత్త డంపింగ్ ప్రాంతాలను మున్సిపల్ కమిషనర్ లోకేష్ తో కలిసి మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు శుక్రవారం ఉదయం సంయుక్తంగా పరిశీలించారు. పట్టణంలోని ప్రధాన రహదారుల వెంట, కాలువల సమీపంలో పేరుకుపోయిన చెత్త, నిర్మాణ వ్యర్థాలు, మురుగు నీటి ప్రవాహం తదితర అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. కాలువల్లో పేరుకుపోయిన చెత్తను వెంటనే తొలగించి, మురుగు నీటి ప్రవాహానికి ఎలాంటి ఆటంకం కలగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే రోడ్ల పక్కన అక్రమంగా నిర్మాణ వ్యర్థాలు, చెత్త వేస్తున్న ప్రాంతాలను గుర్తించి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. పట్టణ పరిశుభ్రతకు ప్రజలు కూడా సహకరించాలని, చెత్తను నిర్దేశిత ప్రాంతాల్లోనే వేయాలని విజ్ఞప్తి చేశారు. పారిశుద్ధ్య పనులను మరింత మెరుగుపరిచేందుకు ప్రత్యేక కార్యాచరణ చేపడుతున్నామని, ప్రజలకు స్వచ్ఛమైన వాతావరణం కల్పించడమే మున్సిపాలిటీ లక్ష్యమని చైర్మన్ తెలిపారు. ఈ తనిఖీలో సానిటేషన్ ఇన్స్పెక్టర్ సుకుమార్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఖమ్మంలో మైనర్ బాలికపై లిఅత్యాచారం చేసిన డ్రైవర్ గౌస్ ను కఠినంగా శిక్షించాలి

### బి ఆర్ స్ పార్టీ మండల అధ్యక్షుడు బొమ్మర వరప్రసాద్ గౌడ్

**(పొనకంటి ఉపేందర్ రావు ప్రజాతీర్పు టేకులపల్లి) జూన్ 12**




,టేకులపల్లి :ఖమ్మంలో మైనర్ భాలిక పై అత్యా చారం హత్యాయత్నం ఘటనపై బిఆర్ఎస్ టేకులపల్లి మండల మాజీ అధ్యక్షుడు బొమ్మర వరప్రసాద్ తీవ్ర దిగ్భ్రాంతి, ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ.. సమాజం తలదించుకునేలా 12 సంవత్సరాల అమాయక బాలికపై కామాంధుడు, డ్రైవర్ గౌస్ జరిపిన ఈ అమానుష దాడిని తీవ్రంగా ఖండించారు. ఖమ్మంలోని ఒక అపార్ట్మెంట్లో బాలికపై అత్యాచారానికి ఒడిగట్టి, అనంతరం నాలుగో అంతస్తు నుండి కిందకు తోసేసి హత్య చేయాలని చూసిన సదరు నిందితుడిని చట్టం ముందు నిలబెట్టి ఉరిశిక్ష పడేలా కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని మరియు పోలీసు యంత్రాంగాన్ని డిమాండ్ చేశారు.మహిళలు, చిన్న పిల్లల రక్షణకు ఎన్ని చట్టాలు వచ్చినా ఇలాంటి మృగాల వల్ల ఇంకా భయాందోళనలు నెలకొనడం దురదృష్టకరమని వరప్రసాద్ ఆవేదన వ్యక్తం చేశారు. బాధితురాలి పరిస్థితి అత్యంత విషమంగా ఉన్నందున ఆమెకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కోరారు. అలాగే,తీవ్రంగా.నష్టపోయిన సదరు మైనర్ బాలిక కుటుంబానికి ప్రభుత్వం తక్షణమే అండగా నిలవాలని, బాధితురాలి కుటుంబానికి ?50 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించి, న్యాయం చేయాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు.

## కల్తీ విత్తనాలు అమ్మేవారిపై .... అధికారులు చర్యలు తీసుకోవాలి

### తహసిల్దార్.కి వినతి పత్రం ఇచ్చిన సిపిఐ నాయకులు.

**(పగడాల రామారావు ప్రజా తీర్పు గార్ల మండల ప్రతినిధి) జూన్ 12**



గార్ల. స్థానిక మండల కేంద్రం లో కల్తీ విత్తనాలు అమ్మే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, రైతులకు సకాలంలో సబ్సిడీ ద్వారా నాణ్యమైన విత్తనాలను, ఎరువులను అందించాలని ఎమ్మార్వో కి వినతి పత్రం అందించిన స్థానిక సిపిఐ నాయకులు ఈ కార్యక్రమంలో మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో పూర్తి స్థాయి ఏర్పాట్లు

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**(వి వెంకటేష్ ప్రజాతీర్పు మంచిర్యాల స్టాప్ రిపోర్టర్) జూన్ 12**

ఈ నెల 13వ తేదీన జిల్లాలో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పర్యటన నేపథ్యంలో పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేయడం జరుగుతుందని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని గూడెం శ్రీసత్యనారాయణ స్వామి ఆలయాన్ని డి.సి.పి. ఎ.భాస్కర్, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు, మంచిర్యాల నియోజకవర్గ శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, గిరిజన సహకార అభివృద్ధి సంస్థ చైర్మన్ కొట్నాక తిరుపతి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్, దండేపల్లి మండల తహసిల్దార్ రోహిత్ దేశ్ పాండే, మండల పరిషత్ అభివృద్ధి అధికారి ప్రసాద్, లక్షెట్టిపేట మున్సిపల్ కమిషనర్ విజయ్, ఆలయ ఈ.ఓ. శ్రీనివాస్ లతో కలిసి సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఈ నెల 13వ తేదీన ఉదయం జిల్లాలోని దండేపల్లి మండలం శ్రీ గూడెం సత్యనారాయణ స్వామి ఆలయం పునర్నిర్మాణం, మినీ లిఫ్ట్ ఇరిగేషన్ పథకానికి శంకుస్థాపన చేస్తారని తెలిపారు. మంచిర్యాల పట్టణంలోని పద్మనాయక ఫంక్షన్ హాల్ లో సింగరేణిలో వైద్య పరంగా విధులు నిర్వహించలేని ఉద్యోగుల కుటుంబ సభ్యులకు నియామక పత్రాలు అందజేస్తారని, సాయంత్రం శ్రీరాంపూర్ ఏరియాలో ఓపెన్ కాస్ట్ గనులను పరిశీలిస్తారని, అనంతరం మంచిర్యాల పట్టణంలో శ్రీ విశ్వనాథ ఆలయ పునర్నిర్మాణానికి భూమి పూజ చేస్తారని తెలిపారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పర్యటన విజయవంతంగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయడం జరుగుతుందని తెలిపారు. మంచిర్యాల పట్టణంలోని వేంపల్లి ప్రాంతంలో గల పద్మావతి ఫంక్షన్ హాల్ లో ఏర్పాట్లను డి.సి.పి., మంచిర్యాల శాసనసభ్యులు, ఎ.సి.పి. ప్రకాష్ లతో కలిసి పరిశీలించారు. తదనంతరం మంచిర్యాల పట్టణంలోని కాలేజ్ రోడ్డులో గల పద్మనాయక ఫంక్షన్ హాల్ ను సింగరేణి సంస్థ శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ తో కలిసి సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



## మన బడి పండగ కరపత్రాలు ఆవిష్కరించిన మండల విద్యాధికారి

**(కపిల్ వాగ్మారే సీఆర్ కే,ప్రజాతీర్పు భైంసా) జూన్ 12**

మన బడి పరిరక్షణ టీం చైర్మన్ సుంకేట మహేష్ బాబు,రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'మనబడిపండగకార్యక్రమంలో భాగంగా ఈరోజు భైంసా పట్టణం లో ప్రభుత్వ పాఠశాలప్రధానోపాధ్యాయులు అడెల్లు శ్రీనివాస్ ,భైంసా మండల విద్యాధికారి మండల విద్యధికారి చేతుల మీదుగా కరపత్రాలను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మన బడి పరిరక్షణ టీం చైర్మన్ సుంకేట మహేష్ బాబు,మండల విద్య అధికారి మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో కల్పిస్తున్న సౌకర్యాలు, ఉచిత విద్య,డిజిటల్ తరగతులు, మధ్యాహ్న భోజనం, ఉచిత పాఠ్యపుస్తకాలు,యూనిఫామ్ వంటి పథకాల గురించి ప్రజలకు వివరించారు. ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ బడులలో నాణ్యమైనవిద్యఅందుతుందని,తల్లిదండ్రులు తమ పిల్లలనుప్రభుత్వ,పాఠశాలల్లో చేర్పించాలని కోరారు.ఈ సందర్భంగా మన బడి పండగ' కార్యక్రమం ద్వారా గ్రామంలోని ప్రతి గల్లీకి వెళ్లి తల్లిదండ్రులనుచైతన్యపరుస్తామనితెలిపారు.సోమవారం సాయంత్రం 5 గంటలకు గల్లీ సమావేశం.నిర్వహించనున్నట్లువెల్లడించారు.ఈ కార్యక్రమంలోమన బడి టీం సభ్యులు రామోజీవార్, గంగప్రసాద్,అకోజీ పవన్ కుమార్ ముత్యం పేరెంట్స్ తదితరులు పాల్గొన్నారు.

## పలు బాధిత కుటుంబాలను పరామర్శించిన ముధోల్ శాసనసభ్యులు పవార్ రామారావు పటేల్

**(కపిల్ వాగ్మారే సీ ఆర్ కే,ప్రజా తీర్పు భైంసా) జూన్ 12**



నిర్మల్ జిల్లాలోని తానూర్ మండలంలోని ఎల్వత్ గ్రామంలో ఇటీవలే అనారోగ్యంతో స్వర్గస్తులైన వారి బాధిత కుటుంబాలను ముధోల్ శాసనసభ్యులు శ్రీ పవార్ రామారావు పటేల్ గారు పరామర్శించారు.ఈ సందర్భంగా ఆయన బాధిత కుటుంబ సభ్యులను కలిసి వారి పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. వారి కుటుంబాలకు ధైర్యం చెప్పి, ఈ కష్టకాలంలో తాను అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.

# కాంట్రాక్టు.. ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించకపోతే.. ప్రభుత్వ వ్యవస్థపై ప్రభావం

- జాతీయ మానవత వెలుగు అవార్డు గ్రహీత దార మధు..

**మంథని, జూన్ 12 (ప్రజాతీర్పు)**



ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్, పార్ట్‌టైం ఉద్యోగుల సేవలపైనే అనేక ప్రభుత్వ కార్యక్రమాలు, కార్యాలయాల నిర్వహణ ఆధారపడి ఉందని జాతీయ మానవత వెలుగు అవార్డు గ్రహీత దార మధు పేర్కొన్నారు. ప్రజలకు సేవలు అందించడంలో వీరి పాత్ర కీలకమైనప్పటికీ, వారి సమస్యల పట్ల తగిన స్థాయిలో స్పందన కనిపించడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అనేక శాఖల్లో శాశ్వత ఉద్యోగులతో సమానంగా బాధ్యతలు నిర్వర్తిస్తున్న ఈ ఉద్యోగులకు నెలల తరబడి జీతాలు ఆలస్యమైనా విధులను నిబద్ధతతో కొనసాగిస్తున్నారని తెలిపారు. సమయానికి వేతనాలు అందక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికీ ప్రజా సేవకు ప్రాధాన్యత ఇస్తూ తమ పనులను నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. చాలా చోట్ల సెలవుల సౌకర్యం లేకుండా పనిచేయాల్సి వస్తుండగా, పని ఒత్తిడి కూడా అధికంగా ఉంటోందన్నారు. ఉద్యోగ భద్రత లేకపోవడం, తక్కువ వేతనాలు, పదోన్నతుల అవకాశాలు లేకపోవడం వంటి సమస్యలు ఉన్నప్పటికీ విధి నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యం చూపకుండా సేవలందిస్తున్నారని తెలిపారు. పై అధికారుల ఒత్తిడిలోనూ ఉద్యోగులు విధులనే ప్రధానంగా భావించి పనిచేస్తున్నారని, ఇంట్లో చెప్పుకోలేక, బయట చెప్పుకోలేక తమ బాధలను వారే భరిస్తున్నారని అన్నారు. తెలిసి తెలియక తమ సమస్యలను పై అధికారుల దృష్టికి తీసుకెళ్లిన ఉద్యోగులను వివిధ కారణాలతో ఇబ్బందులకు గురిచేస్తున్న ఘటనలు ఎన్నో చోటుచేసుకుంటున్నాయని పేర్కొన్నారు. కొందరికి వరుసగా మెమోలు జారీ చేసి అనంతరం సస్పెండ్ చేసే పరిస్థితులు కూడా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి కార్యాలయంలోనూ అధికారులకు సంబంధించిన కొందరు వ్యక్తులు ఉండి, కార్యాలయంలో జరిగే విషయాలను ఎప్పటికప్పుడు అధికారులకు చేరవేస్తూ ఉంటారని దార మధు ఆరోపించారు. అధికారులు అనుకూలంగా భావించని ఉద్యోగులను వివిధ రకాలుగా ఇబ్బందులకు గురిచేస్తూ, తమకు అనుకూలంగా ఉన్న వారిని ప్రత్యేకంగా ప్రోత్సహించే పరిస్థితులు ఉన్నాయని అన్నారు. అలాంటి వారికి విధుల విషయంలో సడలింపులు, సెలవుల విషయంలో వెసులుబాట్లు లభిస్తున్నాయని పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అనేక శాఖల్లో ఇదే పరిస్థితి నెలకొని ఉందన్నారు. దీంతో వ్యవస్థలో ఉన్న లోపాలను సరిదిద్దాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వ యంత్రాంగం సజావుగా నడవడంలో కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్, పార్ట్‌టైం ఉద్యోగుల పాత్ర ఎంతో ముఖ్యమైనదని, వారి సమస్యలను ప్రభుత్వం, ఉన్నతాధికారులు గుర్తించి సమయానికి జీతాలు చెల్లించడం, ఉద్యోగ భద్రత కల్పించడం, సంక్షేమ చర్యలు చేపట్టడం అవసరమని దార మధు కోరారు. కార్యాలయాల్లో విధులను పక్కనబెట్టి వ్యక్తిగత ప్రయోజనాల కోసం వ్యవహరించే వారిని గుర్తించి చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్, పార్ట్ టైం ఉద్యోగుల సేవలకు తగిన గుర్తింపు, గౌరవం లభించినప్పుడే ప్రభుత్వ సేవలు మరింత సమర్థవంతంగా ప్రజలకు చేరుతాయని ఆయన పేర్కొన్నారు. కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్, పార్ట్‌టైం ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించకపోతే ప్రభుత్వ వ్యవస్థపై ప్రతికూల ప్రభావం పడే ప్రమాదం ఉందని దార మధు హెచ్చరించారు. ప్రభుత్వ కార్యాలయాల నిర్వహణలో కీలక పాత్ర పోషిస్తున్న ఈ ఉద్యోగుల సంక్షేమాన్ని నిర్లక్ష్యం చేస్తే సేవల నాణ్యత తగ్గడంతో పాటు వ్యవస్థ క్రమంగా బలహీనపడే పరిస్థితులు ఏర్పడతాయని అన్నారు. ఉద్యోగుల సమస్యలను గుర్తించి తక్షణ చర్యలు తీసుకోవాలని, లేకపోతే ప్రభుత్వ యంత్రాంగం సజావుగా పనిచేయడంలో ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందని పేర్కొన్నారు.

# అత్యుత్తమమైన జ్ఞానపీఠం పైకి నిలువెత్తు అక్షరమైన నిలిచిన సాహితీ శిఖరం... సినారె

**(కవ్వాల సురేందర్, ప్రజాతీర్పు, వేములవాడ) జూన్ 12:**



తెలంగాణ ఖ్యాతిని విశ్వవ్యాప్తం చేసిన విశ్వంబరుడు సింగిరెడ్డి నారాయణరెడ్డి 9వ వర్ధంతి సందర్భంగా ప్రాథమిక పాఠశాల న్యూ అర్బన్ కాలనీ వేములవాడలో సినారె చిత్రపటానికి పూలమాలు వేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది. తదుపరి విద్యార్థులకు మిఠాయిలు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు విక్కుర్తి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ " సినారె తెలుగు సాహిత్య మహారాజుగా నిలిచాడని, జ్ఞానపీఠంపై విశ్వంబరుడిగా నింగికెగిశాడని, సాహిత్య కారులు సినారె జ్ఞాపకాలను పదిలపపరుచుకుంటూ రాష్ట్రవ్యాప్తంగా సాహిత్య కార్యక్రమాలను నిర్వహిస్తున్నారని, రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో అత్యాధునికంగా సినారె స్మారక గ్రంథాలయం ఆయన అభిమానులు, సాహిత్యకారుల హృదయాల్లో శాశ్వతంగా ఆయన జ్ఞాపకాలను పదిలపరిచిందని, సాహితీ కృషీవలుడు, జ్ఞానపీఠం ఎక్కిన డాక్టర్ సి.నారాయణరెడ్డి భౌతికంగా లేకపోయినా ఆయన అక్షరం పలకరిస్తుందని, పాటలు మదిని తాకుతూనే ఉన్నాయని, హన్మాజీపేట ముద్దుబిడ్డ జ్ఞానపీఠ అవార్డు గ్రహీత డాక్టర్ సి.నారాయణరెడ్డి 87 వసంతం లోకి అడుగుపెట్టే క్రమంలోనే జూన్ 12, 2017 లో అక్షర శిఖరమై నింగికెగిసి ఎనిమిదేళ్లు గడిచిపోయాయని, సినారె తాను తిరగాడిన నేల రాజన్న సిరిసిల్ల జిల్లా జ్ఞాపకాల్లో మిగిలిపోగా.. మానేరు ఇసుక తిన్నెలు, మూలవాగులో ప్రవహించిన పాటలను సాహితీ ప్రియులు పాడుకుంటూనే ఉన్నారని, సాహితివేత్తలు, అభిమానులు, కవులు, రచయితలు సినారెతో ఉన్న అనుబంధాలను నెమరు వేసుకుంటున్నారని, సినారె అందుకున్న అవార్డులు, సత్కారాలు ఎన్నో ఉన్నాయని, అత్యుత్తమైన జ్ఞానపీఠం పైకి నిలువెత్తు అక్షరమై నిలిచాడని, 1974లో కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు ,రాజ్యలక్ష్మి అవార్డు, సోవియట్ ల్యాండ్ అవార్డు మరియు 1988లో అత్యున్నత జ్ఞానపీఠ అవార్డును అందుకున్నారని, ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ పురస్కారం, భారతీయ భాషా పరిషత్ పురస్కారం, రాజ్యలక్ష్మి అవార్డు, పద్మభూషణ్, నంది పురస్కారం మరియు అంబేద్కర్, మీరట్ విశ్వవిద్యాలయాల నుంచిగౌరవ డాక్టరేట్లను పొందారని, వెన్నెలవాడ పత్రికకు సంపాదకత్వం వహించారని, వివిధ ప్రక్రియల్లో 95 కి పైగా పుస్తకాలు రాయగా, సినిమాలకు 3500కు పైగా పాటలు రాశారని, నేటి యువ సాహితీవేత్తలు సినారెను ఆదర్శంగా తీసుకొని అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని "పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దర్శేటి లక్ష్మీనారాయణ, దాసరి సుజాత, అంగన్వాడి ఉపాధ్యాయురాలు లిక్కిడి మంజుల, పులి శారద మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



## జిల్లాలో పల్స్ పోలియో కార్యక్రమం పైన సన్నాహక సమావేశం

**(వి వెంకటేష్ ప్రజాతీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్) జూన్ 12**

మంచిర్యాల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో ఈనెల 28వ తేదీన కార్యక్రమం పైన సన్నాహక సమావేశము జిల్లాలోని 18 ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బస్తీధవకానాల పర్యవేక్షకులతో సమీక్ష సమావేశం నిర్వహించి తీసుకోవలసిన చర్యలపైన అవగాహన కలిగించడము సమీక్ష చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో అదనపు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సుధాకర్ నాయక్,ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ ప్రసాద్,డాక్టర్ అనిల్, మరియు సిహెచ్ ఓలు జిల్లా పల్స్ పోలియో సమన్వయక టీం కాకిరాల వెంకటేశ్వర్లు, రాందేవ్,పుట్ట సత్తయ్య,ఎండి రషీద్,అల్లాడి శ్రీనివాస్, మరియు డిపిఓ శ్రీమతి ప్రశాంతి,డి పి హెచ్ ఎన్ ఆర్ ఎస్ పద్మ,అఖిల్,వ్యాక్సిన్ మేనేజర్ మరియు జిల్లాలోని సుప్రవైజర్లు జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్,పాల్గొన్నారు ఈ సమావేశంలో మాట్లాడుతూ ఈనెల 28వ తేదీ నుండి 30వ తేదీ వరకు జిల్లాలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పల్స్ పోలియో కార్యక్రమంలో సుమారు 490 పల్స్ పోలియో కేంద్రాలు ఐదు సంవత్సరము లోపు పిల్లలు జిల్లాలోని 72,000 మందికి పల్స్ పోలియో వేయిస్తున్నట్లు దీనికోసం ముందుగా ఐదు సంవత్సరములు లోపు పిల్లల వివరములను నమోదు చేసుకోవడం వ్యాక్సిన్ క్యారియర్లు సిద్ధం చేసుకోనడం ఐస్ ప్యాకులను తయారు చేసుకోవడం చేయాలని ఆదేశించినారు అదేవిధంగా ఆశ ఆరోగ్య కార్యకర్తలతో సమన్వయం చేసుకుంటూ ఆయా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో వివరములు తయారు చేసుకోవాలని ఆదేశించినారు అదేవిధంగా జిల్లాలో ప్రస్తుతం నడుస్తున్న స్టాప్ డయేరియా కార్యక్రమంలో ప్రతి గ్రామంలో ఓఆర్ఎస్ జింక్ అందుబాటులో ఉంచడం ఐదు సంవత్సరములోపు పిల్లలు ఉన్న పిల్లలు ఇండ్లలో ఓ ఆర్ ఎస్ అందుబాటులో ఉంచడం ఇంకా మిషన్ ఇంద్రధనస్సు కార్యక్రమము మరియు ఇతర కార్యక్రమాల పైన సమీక్ష చేయడం జరిగినది.



## డాక్టర్.వివేక్ జన్మదినం సందర్భంగా కురవి శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు...

**కురవి జూన్ 12 (ప్రజా తీర్పు విలేఖరి)**

ప్రజల సంక్షేమం,విద్యార్థుల అభ్యున్నతి,సామాజిక న్యాయం కోసం నిరంతరం కృషి చేస్తున్న డాక్టర్ వివేక్ పుట్టినరోజు సందర్భంగా ఆయురారోగ్యాలతో, మరింత ప్రజాసేవ చేసే శక్తి సామర్థ్యాలతో ముందుకు సాగాలని స్వామివారిని ప్రార్థించారు.ప్రజల కోసం పరితపించే నాయకుడిగా,పేద విద్యార్థులకు అండగా నిలిచే వ్యక్తిగా డాక్టర్. వివేక్ మరెన్నో విజయాలు సాధించాలని ఆకాంక్షిస్తూ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా అధ్యక్షులు సి.ఎచ్.శ్రీనివాస్,కురవి మేజర్ గ్రామ సర్పంచ్ లక్ష్మి -రాజ్ నాయక్ కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కురవి మండల నాయకులు దళిత రత్న దైద భద్రయ్య,కిన్నెర మల్లయ్య,ఋఖీ× కర్ణాటక రాష్ట్ర అధ్యక్షులు పవన్ గైక్వాడ్,ఎల్ హెచ్ పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గూగులోతు భీమా నాయక్,ఋఖీ× రాష్ట్ర కార్యదర్శి కెలోత్ సాయి కుమార్, కోశాధికారి గూగులోతు సూర్య ప్రకాష్,రాష్ట్ర నాయకులు ఎర్ర దిలీప్,శివ వర్మ, రమేష్,జవహర్,దేవేందర్,మల్లం వంశీ కృష్ణ,రెండ్ల సంతోష్,విఘ్నేష్,గౌతమ్,డాక్టర్ వివేక్ టీమ్ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నీట్ యూజీ రాయడానికి అదనంగా 15 నిమిషాలు.. పరీక్షలో ఎన్టీఏ మార్పులు


విద్యార్థులకు ఉపయుక్తంగా ఉండే పలు మార్పులను నీట్ యూజీ-2026లో అమలు చేయనున్నట్టు జాతీయ పరీక్ష సంస్థ (ఎన్టీఏ) శుక్రవారం వెల్లడించింది. ఆ సంస్థ అధికారిక నోటీస్ ప్రకారం ఈ నెల 21న జరిగే పరీక్షలో ఈ మార్పులను అమలు చేయనున్నారు. తాజా మార్పుల ప్రకారం పరీక్ష సమయాన్ని 15 నిమిషాలు పెంచి 195 నిమిషాలకు పొడిగించారు. ఇందులో పరీక్షకు ముందు హాజరు పట్టికలో సంతకం చేయడం, తనిఖీ తదితర పనులు కూడా ఉంటాయి. రఫ్ వర్క్ చేసుకోవడానికి నాలుగు పేజీలు ఉంటాయి. ఇందులో రెండు పేజీలు సూచనల పేజీ తర్వాత మిగతా రెండు బుక్‌లెట్ చివర్లో ఉంటాయి. అభ్యర్థులు అడ్మిట్ కార్డ్‌లో, సమాచార బులెటిన్‌లో ఉన్న సూచనలను జాగ్రత్తగా చదవాలని ఎన్టీఏ సూచించింది.

# పెంకు ఫ్యాక్టరీ యాజమాన్యాల మొండి వైఖరి విడనాడి చర్చలకు సిద్ధం కావాలి

### ఐ ఎఫ్ టి యు రాష్ట్ర కమిటీ డిమాండ్.

**(పగడాల రామారం ప్రజాతీర్పు బయ్యారం మండల ప్రతినిధి) జూన్ 12**

బయ్యారం. స్థానిక మండల కేంద్రంలోపెంకు ఫ్యాక్టరీ యాజమాన్యం మొండి వైఖరిని నిరసిస్తూ పెంకు కార్మికులు వందలాది మంది బయ్యారం సంత రోడ్డు నుంచి గాంధీ సెంటరు మీదుగా తహశీల్దార్ కార్యాలయం వరకు కార్మికులు భారీగా ర్యాలీ వచ్చి ప్రదర్శన నిర్వహించారు.మహబూబాద్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల పరిధిలో నుంచి వచ్చిన పెంకు కార్మికులను ఉద్దేశించి.. సీపీఐ ఎం ఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ అశోక్ మాట్లాడుతూ పెంకు కార్మికులకు సరైన వేతనాలు లేక పూట గడవక అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పెంకు కార్మికులకు న్యాయమైన వేతనాలు చెల్లించాలని పెంకు యాజమాన్యాలను కోరారు. ఇప్పటికైనా పెంకు యాజమాన్యం మొండి వైఖరి విడనాడి కార్మికులతో చర్చలు జరిపి వేతనాలు పెంచుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. పెంకు కార్మికులకు మౌలిక వసతులు లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని, జబ్బులకు గురై ఆసుపత్రుల పాలవుతున్నారని అన్నారు. కార్మికులకు మౌలిక వసతులు కల్పించి, జబ్బుల బారిన పడకుండా చూడాలని యాజమాన్యం వారిని కోరారు. అంతేకాకుండా పెంకు ఫ్యాక్టరీలలో ఏళ్ల తరబడి పనిచేస్తున్న కార్మికులు శ్రమదోపిడీకి గురవుతున్నారు. ఎండలకు మగ్గిపోతూ12 గంటలపాటు కష్టపడి పనిచేసినా వారికి అందే వేతనం రూ.300 నుంచి రూ.350 మాత్రమే. చాలా కాలంగా పనికి తగ్గ వేతనం అందించాలని డిమాండ్ చేస్తున్నా పెంకు ఫ్యాక్టరీల యాజమాన్యాలు స్పందించకపోవడంతో సమ్మెబాట పట్టామని అన్నారు. ఇల్లెందు, బయ్యారం మండలాల పరిధిలో ఉన్న 11 పెంకు ఫ్యాక్టరీలలో దాదాపు 40 ఏళ్లుగా 128 మంది కార్మికులు పని చేస్తున్నారు. ఉదయం 6 గంటలకు ఫ్యాక్టరీకి పనికి వచ్చిన కార్మికులు సాయంత్రం 6 గంటల వరకు పనిచేస్తే.. రూ.300 నుంచి రూ.350 వరకు వారికి రోజువారీ వేతనం అందుతుంది. దీంతో పెరిగిన నిత్యావసర సరుకుల ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని సమ్మె నోటీసులు సైతం ఇచ్చారు. అయినా యాజమాన్యాలు స్పందించకపోవడంతో తెలంగాణ టైల్స్ వర్కర్స్ యూనియన్ పిలుపు మేరకు సమ్మెకు దిగారు. తమ సమస్యలను పరిష్కరించకపోతే తెలంగాణ టైల్స్ వర్కర్స్ యూనియన్, సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీల సహకారంతో సమ్మెను ఉధృతం చేస్తామని హెచ్చరిస్తున్నారు.




**శ్రమను దోపిడీ చేస్తున్న యాజమాన్యాలు**

పెంకు ఫ్యాక్టరీల యాజమాన్యాలు కార్మికుల శ్రమను దోపిడీ చేస్తున్నాయి. యంత్రాలు వచ్చిన తర్వాత కార్మికులకు పని తక్కువైందనే అంశాన్ని సాకుగా చూపి వారి చేత వెట్టిచాకిరీ చేయించుకుంటున్నాయి. వారికి పనికి తగ్గ వేతనం ఇవ్వకుండా.. యాజమాన్యాలు మాత్రం లాభాలు గడిస్తున్నాయి. ఇన్ని రోజులుగా కార్మికులు సమ్మె చేస్తున్నా యాజమాన్యాలు స్పందించడం లేదు. వెంటనే యాజమాన్యాలు చర్చలు జరిపి, వేతనాల పెంపునకు చర్యలు తీసుకోవాలి. లేదంటే తమ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

**శ్రమకు ఫలితం దక్కే వరకు పోరాడుతాం.**

తెలంగాణ టైల్స్ వర్కర్స్ యూనియన్ పిలుపు మేరకు కార్మికుల సమ్మెకు సంపూర్ణ మద్దతు తెలుపుతున్నాం. వేతనాల పెంపు కోసం కార్మికులు చేస్తున్న సమ్మెలో న్యాయం ఉంది. పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలి. యాజమాన్యాలు మొండి వైఖరి వీడి కార్మికుల గురించి ఆలోచించాలి. వెంటనే యాజమాన్యాలు కార్మికులను చర్చలకు పిలిచి, ఆమోదయోగ్యంగా వేతనాలు పెంచేందుకు చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. అనంతరం స్థానిక తహశీల్దార్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ టైల్స్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు వైబాగుల శ్రీను, ప్రధాన కార్యదర్శి నెల్లూరి నాగేశ్వరరావు, వంగూరి వెంకన్న, షైక్. పాషా, గణేష్, రవి, సనప పొమ్మయ్య, కోటక్క,సాంబయ్య, ఆదినారాయణ, లక్ష్మణ్, పూకే శివ,కవిత, కాంతమ్మ, రామ్ చందర్, మంగన్న తదితరులు పాల్గొన్నారు.




## 2 బి ఎచ్ కె కాలనీల పేద పిల్లలకు ప్రైవేట్ స్కూళ్లలో ఉచిత విద్య

- కలెక్టర్ ఆదేశాలతో దమ్మాయిగూడ శ్రీ చైతన్య స్కూల్లో అడ్మిషన్లు

**(వినోద్, ప్రజా తీర్పు దమ్మాయిగూడ, మేడ్చల్ జిల్లా) జూన్ 12**

తెలంగాణ డిగ్నిటీ హౌసింగ్ కాలనీస్ 2 బి ఎచ్ కె జాయింట్ యాక్షన్ కమిటీ సభ్యుల నిరంతర కృషి ఫలితంగా మేడ్చల్ జిల్లాలోని డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల సముదాయాల్లో నివసిస్తున్న పేద పిల్లలకు ప్రైవేట్ పాఠశాలల్లో ఉచిత విద్య లభించేలా అడుగులు పడ్డాయి. విద్యా హక్కు చట్టం-2009 (ఆర్ టీ ఈ ) ప్రకారం పేద పిల్లలకు ప్రైవేట్ పాఠశాలల్లో 25% ఉచిత సీట్లు కేటాయించాలని కోరుతూ జాయింట్ యాక్షన్ కమిటీ గత నెల మేడ్చల్ జిల్లా కలెక్టర్‌కు విజ్ఞప్తి చేసింది. దీనిపై సానుకూలంగా స్పందించిన కలెక్టర్.. జిల్లాలోని 20 డబుల్ బెడ్‌రూమ్ సముదాయాల చుట్టుపక్కల ఉన్న ప్రైవేట్ పాఠశాలలు ఈ చట్టాన్ని ఎందుకు అమలు చేయడం లేదని జిల్లా విద్యాశాఖాధికారి (డి ఈ ఓ) ని ప్రశ్నించారు. ఈ చట్టాన్ని కచ్చితంగా అమలు చేయాలని ఆదేశించడంతో, డి ఈ ఓ గారు జిల్లాలోని 15 మంది మండల విద్యాశాఖాధికారులకు (ఎం ఈ ఓ) గత నెల 21/05/2026న సర్క్యులర్ జారీ చేశారు. కలెక్టర్ ఆదేశాల నేపథ్యంలో, ఈరోజు దమ్మాయిగూడలోని శ్రీ చైతన్య టెక్నో స్కూల్ యాజమాన్యం స్పందించి ఐదుగురు పేద విద్యార్థులను తమ పాఠశాలలో ఉచితంగా చేర్చుకుంది. ఈ కార్యక్రమానికి దమ్మాయిగూడ మాజీ మున్సిపల్ చైర్మన్ వాసుపతి ప్రణీత గారు ముఖ్య అతిథిగా విచ్చేసి, పిల్లలకు అడ్మిషన్ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పేద పిల్లల చదువుకు విద్యా హక్కు చట్టం ఎంతో దోహదపడుతుందని, దీనిని అమలు చేయడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ డిగ్నిటీ హౌసింగ్ కాలనీస్ 2 బి ఎచ్ కె జాయింట్ యాక్షన్ కమిటీ ప్రెసిడెంట్ సందీప్, సెక్రటరీ శివ, ఇతర డైరెక్టర్లు, కమిటీ సభ్యులు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.




## విశారదన్ అరెస్టు అక్రమం,అప్రజాస్వామికం

**నిర్మల్ జిల్లా ప్రతినిధి,జూన్ 12(ప్రజాతీర్పు )**

బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ చైర్మన్ డాక్టర్ విశారదన్ మహారాజ్ కేవలం అణగారిన వర్గాలైన పేదల పక్షం నిలబడ్డందుకు అరెస్టు చేయడం అక్రమం,అప్రజాస్వామికం అని బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ జిల్లా అధ్యక్షులు యాటకారి సాయన్న ముదిరాజ్ అన్నారు. శుక్రవారం నిర్మల్ జిల్లా కేంద్రంలోని బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ కార్యాలయం లో నిర్వహించిన సమావేశం లో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విశారదన్ మహారాజ్ కు వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేకనే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం,సీఎంరేవంత్ రెడ్డి బీసీ ఎస్సీ ఎస్టీలను అణచివేసే దిశగా ఇలాంటి అరెస్టులు చేస్తున్నాడని విమర్శించారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా భూములను ఆక్రమణ చేస్తున్న అగ్రకులాలైన రెడ్డి, వెలుమలకు విశారదన్ మహారాజ్ ఒక్కరే అడ్డు తగులుతున్నారని, బీసీ ఎస్సీ ఎస్టీలకు ఎక్కడ అన్యాయం జరిగిన వారిని చైతన్య పరుస్తూ ప్రభుత్వాలపై పోరాటం చేస్తున్నందున అరెస్టులకు కారణమని జేఏసీ లీగల్ సెల్ అడ్వైజర్ గొడుగు గంగాధర్ అన్నారు. వెంటనే ఆయనను విడుదల చేయకుంటే జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వం పై నిరసన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జేఏసీ రాష్ట్ర కమిటీ సభ్యులు రామగిరి రవీందర్, నాయకులు సుంకరి రాజు చారి, సాకలి సుధాకర్, పులి శంకర్ పాల్గొన్నారు.

## పేదలకు అండగా ప్రభుత్వం

- 40 సి ఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేసిన శ్రీహరిరావు

**నిర్మల్ జిల్లా ప్రతినిధి, జూన్ 12(ప్రజాతీర్పు )**



నిర్మల్ నియోజకవర్గ ఇంచార్జ్ కూచాడి శ్రీహరిరావు ఆధ్వర్యంలో ముఖ్య మంత్రి సహాయ నిధి చెక్కులను శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా 40 మంది లబ్ధిదారులకు 10 లక్షల 40 వేలవిలువైన చెక్కులను అందజేశారు. ముఖ్య మంత్రి సహాయ నిధి ఆర్థిక ఇబ్బందులు, వైద్య చికిత్సలు, అత్యవసర పరిస్థితుల్లో ఉన్న పేద కుటుంబాలకు అండగా నిలుస్తుందని అన్నారు. ఈ సందర్భంగా శ్రీహరిరావు మాట్లాడుతూ, ప్రజల సంక్షేమమే తమ లక్ష్యమని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అందేలా కృషి చేస్తున్నామని, ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో ఉపశమనం కలిగిస్తోందని తెలిపారు. ప్రజలు ఎలాంటి మధ్యవర్తులను ఆశ్రయించకుండా నేరుగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. లబ్ధిదారులు చెక్కులు అందుకున్న అనంతరం రాష్ట్ర ప్రభుత్వానికి, అలాగే తమ సమస్యలను గుర్తించి సహాయం అందించిన కూచాడి శ్రీహరిరావుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



## ఆటో కార్మికుల సమస్యలపై ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలి.. మహమ్మద్ హబీబ్ పాషా

**(దండే భూమన్న ప్రజా తీర్పు మంచిర్యాల జిల్లా ప్రతినిధి) జూన్ 12**

రాష్ట్రంలోని 7,50,000 మంది ఆటో కార్మికుల ఆత్మఘోషను శాసనసభలోను, ప్రజాక్షేత్రంలోను వినిపించి వారి సమస్యలను ప్రభుత్వం, ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లాలని కోరుతూ కొమురంభీం ఆసిఫాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు కోవా లక్ష్మికి 10 ప్రధాన డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని భారత రాష్ట్ర ట్రేడ్ యూనియన్ (బిఆర్‌టియు) జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ హబీబ్ పాషా, రత్నం శ్రీనివాస్ లు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మహమ్మద్ హబీబ్ పాషా మాట్లాడుతూ.. ఆటో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని, రాష్ట్ర వ్యాప్తంగా లక్షలాది మంది ఆటో కార్మికులు ఆర్థిక ఇబ్బందులు, ఉపాధి సమస్యలు, పెరుగుతున్న ఖర్చులతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఆటో కార్మికుల సమస్యలను ప్రభుత్వం అత్యవసరంగా పరిగణించి తగిన చర్యలు చేపట్టాలని, వారి హక్కులను పరిరక్షించే విధంగా నిర్ణయాలు తీసుకోవాలని కోరారు. అలాగే ఆటో కార్మికుల తరఫున శాసనసభలో స్వరం వినిపించి, వారి డిమాండ్ల సాధనకు కృషి చేయాలని ఎమ్మెల్యేను కోరినట్లు తెలిపారు.

## ధర్మారం సమీపంలో ఆర్టీసీ బస్సు - ద్విచక్ర వాహనం ఢీకొన్న ప్రమాదం

- ఇద్దరికి తీవ్ర గాయాలు.. ఒకరి కాలు నుజ్జునుజ్జు
- సమయానికి స్పందించిన 108 అంబులెన్స్ సిబ్బంది

**నర్సంపేట జూన్ 12 (ప్రజా తీర్పు)**



వరంగల్,ధర్మారం సమీపంలో శుక్రవారం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. శాయంపేట గ్రామానికి చెందిన మోదం నవీన్ (40), రవీందర్ (50) ధర్మారం గ్రామంలో జరిగిన ఒక మరణ కార్యక్రమానికి హాజరై తిరిగి స్వగ్రామానికి ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా, నర్సంపేట నుంచి వరంగల్ వైపు వెళ్తున్న ఆర్టీసీ బస్సు వారి వాహనాన్ని ఢీకొట్టింది.

ప్రమాదం జరిగిన అనంతరం బస్సు ద్విచక్ర వాహనాన్ని కొంత దూరం వరకు ఈడ్చుకెళ్లినట్లు స్థానికులు తెలిపారు. ఈ ఘటనలో నవీన్ కుడికాలు పూర్తిగా నుజ్జునుజ్జై తెగిపడగా, రవీందర్‌కు తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న వెంటనే వరంగల్ 108 అంబులెన్స్ సిబ్బంది ఈ ఎం టి కరుణాకర్, పైలట్ సాంబయ్యతో పాటు ధర్మారం 108 అంబులెన్స్ సిబ్బంది ఈ ఎం టి కమలాకర్, పైలట్ రమణారెడ్డి సంఘటనా స్థలానికి చేరుకుని క్షతగాత్రులకు అత్యవసర వైద్య సేవలు అందించారు. రెండు అంబులెన్సుల ద్వారా ప్రాథమిక చికిత్స అందిస్తూ వెంటనే ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు. క్షతగాత్రుల పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని వేగంగా స్పందించి అత్యవసర చికిత్స అందించిన 108 సిబ్బంది సేవలను ఎంజీఎం ఆస్పత్రి అత్యవసర విభాగ వైద్య సిబ్బంది అభినందించారు.



## అవినీతిని ప్రశ్నిస్తే దాడులా..? అధికారులనే వదలని మొరం మాఫియా అరాచకం

**నర్సంపేట స్ జూన్ 12 (ప్రజా తీర్పు)**

నర్సంపేట మండలంలోని మాదన్నపేట చెరువులో జరుగుతున్న అక్రమ మొరం దందాను అడ్డుకునేందుకు వెళ్లిన రెవెన్యూ అధికారులపై దాడి జరగడం అత్యంత దుర్మార్గమైన చర్య అని బీజేపీ నర్సంపేట పట్టణ శాఖ తీవ్రంగా ఖండించింది. అక్రమార్కుల ఆగడాలు ఎంతలా పెరిగిపోయాయో ఈ ఘటన స్పష్టంగా చూపిస్తోందని పేర్కొంది. "అధికారులకే రక్షణ లేకుంటే సాధారణ ప్రజల పరిస్థితి ఏమిటి?" అని బీజేపీ ప్రశ్నించింది. ప్రభుత్వ అధికారులపై దాడులు చేయడం అంటే చట్టాన్ని, ప్రభుత్వ వ్యవస్థను సవాల్ చేయడమేనని పేర్కొంది. మాదన్నపేట చెరువులో జరుగుతున్న అక్రమ మొరం దందాపై సమగ్ర విచారణ జరిపి, దాడికి పాల్పడిన వారిని వెంటనే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని, అలాగే మొరం మాఫియాకు అండగా ఉన్న వారిపై కూడా చర్యలు తీసుకోవాలని బీజేపీ నర్సంపేట పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్ డిమాండ్ చేశారు అవినీతిని ప్రశ్నిస్తే దాడులా..? మొరం మాఫియా అరాచకాలకు అడ్డుకట్ట వేయాలి! అధికారులపై దాడి చేసిన వారిని వెంటనే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలి!" "అక్రమ మొరం దందాపై ప్రభుత్వం ఉక్కుపాదం మోపాలి! గూడూరు సందీప్ పట్టణ అధ్యక్షులు, బీజేపీ నర్సంపేట.



## ఘనంగా ముగిసిన ప్రజాపాలన ప్రగతిప్రణాళిక కార్యక్రమం

**నిర్మల్ జిల్లా ప్రతినిధి,జూన్ 2(ప్రజాతీర్పు )**

ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణలో భాగంగా అటవీ శాఖ ఆధ్వర్యంలో జూన్ 1వ తేదీ నుండి నిర్వహించిన 12 రోజుల ప్రత్యేక కార్యాచరణ కార్యక్రమం శుక్రవారం విజయవంతంగా ముగిసింది.ఈ 12 రోజులపాటు జిల్లా వ్యాప్తంగా విద్యార్థులు, యువత, ప్రజలకు పర్యావరణ పరిరక్షణ, వన్యప్రాణుల సంరక్షణ, గ్లోబల్ వార్మింగ్ ప్రభావాలు, ప్లాస్టిక్ వినియోగం వల్ల కలిగే నష్టాలు, ప్లాస్టిక్ నిషేధం వంటి అంశాలపై విస్తృత అవగాహన కల్పించబడింది. అలాగే విద్యార్థుల్లో పర్యావరణ చైతన్యాన్ని పెంపొందించేందుకు వ్యాసరచన, ఉపన్యాసం, చిత్రలేఖన పోటీలు నిర్వహించగా, వాటిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు, మెమెంటోలు అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒకరి భాద్యత అని,భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన,హరిత వాతావారణాన్ని అందించేందుకు అందరు తమవంతు కృషిచేయాలని అటవీ శాఖ అధికారులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సుశాంత్ సుఖదేవ్ భోబడే,, జిల్లా అటవీ అధికారి, నిర్మల్ పాల్గొనగా, నాగిని భాను, అటవీ మండలాధికారి, నిర్మల్, జి. రామకృష్ణారావు, అటవీ క్షేత్రాధికారి, నిర్మల్, ఎం.డి. నజీర్ ఖాన్, పాత్రికేయులు పాల్గొన్నారు.

# యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండి ఉజ్వల భవిష్యత్తును నిర్మించుకోవాలి

- సమాజానికి, ప్రజలకు సేవ చేసే వనరుగా యువత ఎదగాలి
- సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్

**(అనంతుల శ్రీనివాస్ గౌడ్, ప్రజా తీర్పు సూర్యాపేట జిల్లా ప్రతినిధి) జూన్ 12**



ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా సూర్యాపేట జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో చివ్వెంల మండల పరిధిలోని దురాజుపల్లి గ్రామ సమీపంలో గల లిప్రతిష్ట ఫార్మసీ కళాశాలలో విద్యార్థులకు డ్రగ్స్ నిర్మూలన పట్ల విస్తృత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సూర్యాపేట జిల్లా ఎస్పీ లిశ్రీ నరసింహ ఐపీఎస్ గారు ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ మన సమాజం నుండి డ్రగ్స్ తరిమివేసి డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉన్నది, దీనికోసం సంబంధిత ప్రభుత్వ అధికారులు, జిల్లా పోలీస్, జిల్లా యంత్రాంగం అనుక్షణం పని చేస్తుంది అన్నారు. యువత, విద్యార్థులు ఉన్నత లక్ష్యాల వైపు సాధన చేయాల్సి అన్నారు, కష్టపడే వయస్సులో వ్యసనాలకు అలవాటు పడొద్దు, చెడుకు దూరంగా ఉండాలి, మంచి స్నేహితులను, మంచి పుస్తకాలను ఎంచుకోవాలి, తల్లిదండులకు, చదువు నేర్పు గురువులకు మంచి పేరు తేవాలి, సమాజానికి, ప్రజలకు మంచి సేవ చేసే వనరుగా ఎదగాలి అని అన్నారు.లి మహిళలు, బాలలు, విద్యార్థుల రక్షణలో అనుక్షణం పని చేస్తున్నాము అన్నారు. ప్రస్తుతం మన సమాజాన్ని, ముఖ్యంగా దేశానికి వెన్నుముక లాంటి యువతను డ్రగ్స్ మహమ్మారి పట్టిపీడిస్తోందని అన్నారు. మాదకద్రవ్యాల వల్ల భావితరాలు తమ ఉజ్వల భవిష్యత్తును చేతులారా కోల్పోతున్నాయని హెచ్చరించారు. డ్రగ్స్‌కు బానిసలైన యువత తీవ్ర అనారోగ్యాల బారిన పడటమే కాకుండా, కుటుంబాలను రోడ్డున పడేస్తున్నారని పేర్కొన్నారు. "దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉంది. అలాంటి యువశక్తి డ్రగ్స్ లాంటి మాదకద్రవ్యాలకు బానిసలైతే దేశ ప్రగతి కుంటుపడుతుంది. డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్క విద్యార్థి, పౌరుడు భాగస్వాములు కావాలి అన్నారు. జిల్లాలో ఎక్కడైనా డ్రగ్స్, గంజాయి విక్రయాలు జరుగుతున్నా, వాటి మూలాలు ఉన్నా వెంటనే పోలీసు వారికి సమాచారం అందించి సహకరించాలి. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయి. గంజాయి లేదా ఇతర వ్యసనాలకు బానిసలైన వారు ఎవరైనా ఉంటే, వారిని గుర్తించి సంరక్షణ (పునరావాస) కేంద్రాలకు తరలించి వారి జీవితాల్లో మార్పు తీసుకురావడానికి అందరూ కృషి చేయాలి అన్నారు. జిల్లా పోలీస్ శాఖ డ్రగ్స్ నిర్మూలనకు అనుక్షణం పనిచేస్తోంది. నిత్యం తనిఖీలు నిర్వహిస్తూ, గంజాయి సంబంధిత కేసుల్లో ఉన్న పాత నేరస్థులపై నిఘా ఉంచి, వారికి కౌన్సిలింగ్ ఇస్తున్నాము అన్నారు. డ్రగ్స్ మహమ్మారిని రూపుమాపడంలో యువతరం ముందుండాలని, సమాజ మార్పు కోసం పోలీసులతో చేతులు కలపాలని ఎస్పీ పిలుపునిచ్చారు. డ్రగ్స్, గంజాయి నిర్మూలనలో తమ వంతు భాగస్వాములం అవుతాము, గంజాయి అలవాటు ఉన్నవారిలో పరివర్తన తెస్తాం అని విద్యార్థులు ప్రతిజ్ఞ చేయించడం జరిగినది. ఈ సమాజంలో మరో తీవ్ర అంశాలు రోడ్డు ప్రమాదాలు, సైబర్ మోసాలు అన్నారు. వీటిని అరికట్టాలంటే ప్రజలు అవగాహన, ముందు చూపు, జాగ్రత్తలు ప్రదానం అన్నారు. జీవితంలో ఎదిగి కుటుంబాలకు తల్లిదండ్రులకు అండగా ఉండాల్సిన వారు అజాగ్రత్తగా వాహనాలు నడుపు రోడ్డు ప్రమాదాలకు గురవుతున్నారు అన్నారు. వాహనాలు నడిపేటప్పుడు ముందస్తు జాగ్రతలు పాటించాలి అని కోరారు. అత్యాశకు పోయి అపరిచితులకు మన వ్యక్తిగత సమాచారాన్ని ఇచ్చినట్లయితే మోసాలకు గురి అవుతామని తెలిపారు. సోషల్ మీడియాలో వచ్చే ప్రకటనలు ఫోన్లకు వచ్చే మెసేజ్లను స్పందించి అపరిచితులకు ఎవరు డబ్బులు చెల్లించవద్దు అని కోరారు. బహుమతులు ఉన్నాయి తక్కువ తక్కువ వడ్డీలకు లోన్స్ ఇస్తాము ప్రభుత్వ పథకాలు ఇస్తాము ప్రాసెసింగ్ ఫీజు చెల్లించాలి అంటే అలాంటి సమాచారాన్ని నమీ ఎవరు కూడా అపరిచితులకు డబ్బులు పంపకూడదు అన్నారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట రూరల్ సిఐ రాజశేఖర్, చివ్వెంల ఎస్ఐ మహేష్, కనకరాత్నం, బరోసా ఎస్ఐ మౌనిక, షీ టీం ఎస్సై నీలిమ, పోలీసు సిబ్బంది కళాశాల యాజమాన్యం డా. రామకృష్ణ, అధ్యాపకులు, పెద్ద సంఖ్యలో విద్యార్థిని, విద్యార్థులు మరియు పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



## సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ నుండి మినహాయింపు ఇవ్వాలి

**తపస్ జిల్లాఅధ్యక్షులు, బోయినపల్లి ప్రసాద్ రావు...**

**( గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) జూన్ 12.**

ఇన్సర్వీస్ ఉపాధ్యాయులకు ఎం సి టి ఈ నిబంధనలకు అనుగుణంగా 2025 1,సెప్టెంబర్ లో సుప్రీం కోర్ట్ తీర్పు వెలువడింది . దీనితో ఆందోళన చెందిన సర్వీస్ ఉపాధ్యాయులు 65 రివ్యూ పిటిషన్ వేశారు నిబంధనల ఆధారంగానే సుప్రీం కోర్ట్ ఆ రివ్యూలను కొట్టివేస్తూ 2028 ఆగస్టు 31 లోపు ఇన్ సర్వీస్ టీచర్స్ కు చివరి అవకాశంగా తీర్పు ఇచ్చినది. దీని ప్రకారం సర్వీస్ రిమూవ్ చేసే అవకాశం ఉంది., తెలంగాణ లో 30000 మంది ఉపాధ్యాయులకు టెట్ పాస్ కావాల్సిన అవసరం ఉంది., ఇటీవల ప్రత్యేకంగా 2సార్లు టెట్ నిర్వహణ చేస్తామనే రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం కాస్త ఊరట మాత్రమే., విద్యా హక్కు చట్టం అమలు ద్వారా టెట్ అంశం ప్రస్తావన జరిగింది, ఏప్రిల్ 1,2010 పూర్వం న్యాయ బద్దంగా నోటిఫికేషన్ వచ్చి నియామకం అయిన ఉపాధ్యాయులకు ఆనాడు టెట్ అవసరం లేదు స్పష్టంగా పేర్కొనడం జరిగింది, తర్వాత ఇుజ నోటిఫికేషన్ లో టెట్ అర్హత ఆధారంగానే నియామకాలు జరుగుతున్నాయి., ఏప్రిల్ 1,2010 ఆర్ టి రూల్స్ అనుగుణంగా టెట్ నిబంధనలు చేర్చింది. ఈ నిబంధనల ఆధారంగానే సుప్రీం కోర్ట్ తీర్పు ఇచ్చింది., ఇది ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు అన్యాయం కల్గిస్తుంది., గత 30 సంవత్సరాలనుండి ఉపాధ్యాయులు ఎంపిక చేసుకున్న విషయం లో భోదిస్తున్నారు.టెట్ లో మాత్రం అన్ని విషయాలు కలిపి పరీక్షలు పెట్టడం జరుగుతుంది., భాషా ఉపాధ్యాయులకు, ఇతర సబ్జెక్టు ఉపాధ్యాయులు కూడా తమ బోధన కు సంబంధం లేని సబ్జెక్టు చదవి పరీక్షలు రాయాల్సిన పరిస్థితి ఉంది. అలాంటిప్పుడు ప్రత్యేకంగా టెట్ ఎన్ని సార్లు పెట్టిన ప్రయోజనం లేదనే భావన ఉపాధ్యాయుల్లో ఉంది., పైగా చీజజు=, రాజజు= ఆధ్వర్యంలో, దీక్ష నిష్ఠ,లాంటి అనేక ఆన్లైన్ వృత్యంతర శిక్షణ ఇస్తూనే ఉన్నారు., తద్వారా సమకాలిన పరిస్థితులకు అనుగుణంగా ఉపాధ్యాయులు నేర్చుకుంటున్నారు., ఇది అసంబద్ధ నిర్ణయంగా తపస్ అనేక మార్లు ప్రభుత్వాలకు నివేదించింది ,తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం -టి పి యూ ఎస్ ద్వారా కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ఆర్డినేన్స్ తెచ్చి ఏప్రిల్ 1,2010 కన్న ముందు వేసిన నోటిఫికేషన్ ద్వారా నియమాలు అయినా ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ నుండి మినహాయింపు ను కోరుకుంటున్నాము., తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడా కేంద్రంప్రభుత్వం ను ఒప్పించేలా తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాము. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బాధ్యులు బోనగిరి దేవయ్య సందెల్లి మలహర్రావు జిల్లా ఆర్థిక కార్యదర్శి నాగమల్ల రమేష్ సారంగాపూర్ మండల అధ్యక్షులు జిక్కిలేటి శ్రీనివాసరావు జగిత్యాల్అర్బన్ అధ్యక్షులు రామకృష్ణజగిత్యాల మండల అధ్యక్షులు రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.



## బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు కృషి చేయాలి

- ధర్మపురి జూనియర్ సివిల్ కోర్టు న్యాయమూర్తి వై. జానకి
- కొత్తపేటలో ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవం

**( ఎలుక భగవాన్ యాదవ్, ప్రజాతీర్పు, ఎండపల్లి) జూన్ 12 :**

బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని, బడి ఈడు పిల్లల చేతిలో పుస్తకాలు ఉండాలి గాని పనిముట్లు కాదని ధర్మపురి జూనియర్ సివిల్ కోర్టు న్యాయమూర్తి యోగి జానకి పేర్కొన్నారు.ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం కొత్తపేట గ్రామంలో ధర్మపురి బార్ కౌన్సిల్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన న్యాయమూర్తి జానకి మాట్లాడుతూ బాల కార్మిక వ్యవస్థ సమాజానికి శాపమని, ప్రతి చిన్నారి విద్యను అభ్యసించి ఉన్నత స్థాయికి ఎదిగే అవకాశాన్ని కల్పించడం మనందరి బాధ్యతగా భావించి బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు కృషి చేయాలని అన్నారు. బార్ కౌన్సిల్ ప్రధాన కార్యదర్శి రామడుగు రాజేష్ మాట్లాడుతూ పిల్లలను పనులకు పంపకుండా పాఠశాలలకు పంపించాలని, పిల్లల ఉజ్వల భవిష్యత్తుకై బాలల హక్కుల పరిరక్షణ, బాల కార్మిక నిర్మూలనకు ప్రజల్లో మరింత అవగాహన పెంచాల్సిన అవశ్యకత ఉత్పన్నమైందని, ఆ దిశగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బాల కార్మిక చట్టాలను కఠినతరం చేయాలని కోరారు. అనంతరం వేదికపై అతిథులను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమ నిర్వహణకై కృషిచేసిన గ్రామ సర్పంచ్ జీరెడ్డి మహేందర్ రెడ్డిని పలువురు అభినందించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జీరెడ్డి మహేందర్ రెడ్డి, ధర్మపురి సీఐ ఏ.రాం నర్సింహారెడ్డి, వెల్గటూర్ ఎస్సై పి.ఉదయ్ కుమార్, ధర్మపురి బార్ కౌన్సిల్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బందెల రమేష్, రామడుగు రాజేష్, లీగల్ ఎయిడ్ కౌన్సిల్ జాజాల రమేష్, న్యాయవాది కలమడుగు హరి ప్రసాద్, గ్రామస్థులు, మహిళలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## లక్నోలో కాక్రోచ్‌ల నిరసన.. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాకు డిమాండ్

పోటీ పరీక్షల్లో అవకతవకలకు నిరసనగా శుక్రవారం కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) ఆధ్వర్యంలో లక్నోలో భారీ నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సీజేపీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కేతోపాటు నిరసనకారులు కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. మెడికల్, రెవెన్యూ, పరిపాలన వంటి ప్రభుత్వ ఉద్యోగాల కోసం పోటీ పడుతున్న అభ్యర్థులు సుమారు ఆరువేల మంది లక్నోలోని ఈకో గార్డెన్‌కు ఉదయమే చేరుకున్నారు.

# కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బాల కార్మిక చట్టాలను పగడ్బందీగా అమలు పర్చాలి

- అంతర్జాతీయ మానవ హక్కుల ఆర్గనైజేషన్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు పాలకుర్తి విజయ్ కుమార్ డిమాండ్


**నర్సంపేట జూన్ 12 (ప్రజాతీర్పు)**



ప్రపంచ బాల కార్మికుల వ్యవస్థ వ్యతిరేక దినోత్సవం జూన్ 12న ప్రతి సంవత్సరం జరుపుకుంటాం నర్సంపేట పట్టణంలోని అంతర్జాతీయ మానవ హక్కుల ఆర్గనైజేషన్ కార్యాలయంలో ఒక పత్రిక ప్రకటన ద్వారా చిన్నారుల హక్కులను పరిరక్షించడం బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనపై సమాజంలో అవగాహన పెంచడం యొక్క దినోత్సవం ప్రధాన ఉద్దేశం 2002లో అంతర్జాతీయ కార్మిక వ్యవస్థ ఈ దినోత్సవాన్ని ప్రారంభించింది ప్రతి చిన్నారికి చదువుకునే హక్కు ఆడుకునే హక్కు సురేక్షతమైన బాల్యాన్ని గడిపే హక్కు ఉంది కానీ పేదరికం నిరక్షరాస్యత సామాజిక అసమానతల కారణంగా ఇంకా ఎంతో మంది చిన్నారులు బాల కార్మికులుగా మారు తున్నారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బాల కార్మిక చట్టాలను పకడ్బందీగా అమలుపరిచి బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించాలని అంతర్జాతీయ మానవ హక్కుల ఆర్గనైజేషన్ వరంగల్ జిల్లా అధ్యక్షులు వరంగల్ జిల్లా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటర్ కమిటీ మెంబర్ పాలకుర్తి విజయ్ కుమార్ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు ఈ యొక్క బాధ్యత ప్రభుత్వాలదే కాకుండా తల్లిదండ్రులు ఉపాధ్యాయులు ప్రజాప్రతినిధులు స్వచ్ఛంద సంస్థలు మరియు ప్రతి పౌరుడు తమవంతు బాధ్యతగా బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించాలని తమ వంతు బాధ్యత నిర్వహించాలి పనిలో ఉన్న చిన్నారిని చూసినప్పుడు సంబంధిత అధికారులకు సమాచారం అందించడం కూడా మన సామాజిక బాధ్యత చట్టాలు ఉన్నప్పటికీ హోటల్ లో టీ కిరాణం దుకాణాలు ఇటుక బట్టీలు వ్యవసాయ రంగ పరిశ్రమల రంగాలలో మరియు గృహ పనుల వంటి అనేక రంగాలలో బాల కార్మికులు ఇంకా పని చేస్తూనే ఉన్నారు ఈ సమాజంలో మార్పు తీసుకురావడం కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా ప్రతి చిన్నారి చేతుల పుస్తకం ఉండాలి బాల్యం పని కోసం కాదు బంగారు భవిష్యత్తు కోసం అని ప్రతి చిన్నారిని పాఠశాలకు పంపుదాం వారి కలలకు రెక్కలు తొడుగుతాం బాల కార్మిక వ్యవస్థ లేని సమాజమే నిజమైన అభివృద్ధి చెందిన సమాజం అని పాలకుర్తి విజయ్ కుమార్ పిలుపునిచ్చారు

# గులాబీ దళంలో జోష్ నింపిన ట్రబుల్ షూటర్ పర్యటన

- జమ్మికుంటలో హరీష్ రావు సభ సక్సెస్
- ప్రభుత్వంపై విమర్శనాస్త్రాలు సంధించిన హరీష్ రావు
- సభ్యత్వ నమోదుపై పై పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం



**హుజూరాబాద్ జూన్ 12 (ప్రజాతీర్పు ప్రత్యేక ప్రతినిధి)**

హుజురాబాద్ నియోజకవర్గం లో శుక్రవారం జరిగిన మాజీ మంత్రి, బి ఆర్ ఎస్ శాసనసభ పక్ష నేత, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు పర్యటన పెద్ద ఎత్తున విజయవంతం కావడం స్థానిక గులాబీ శ్రేణుల్లో జోష్ నింపింది. ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గస్థాయి బి ఆర్ ఎస్ సభ్యత్వ నమోదు సన్నాహక సమావేశాన్ని జమ్మికుంట ఎం పి ఆర్ గార్డెన్లో నిర్వహించారు. బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున ఈ సమావేశానికి హాజరయ్యారు. అంతకుముందు హరీష్ రావుకు పార్టీ శ్రేణులు నినాదాలతో భారీ ర్యాలీగా స్వాగతం పలికాయి. మాజీ మంత్రి హరీష్ రావు, ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి పార్టీ శ్రేణులను తమ ప్రసంగాలతో ఉత్తేజపరిచారు. మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు తనదైన శైలిలో కాంగ్రెస్ పార్టీపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై విమర్శనాస్త్రాలు సంధించారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలను అమలు చేయడం లేదని హరీష్ రావు విమర్శించారు. అలాగే తెలంగాణ రైతాంగానికి నిరంతర విద్యుత్ ఇచ్చే ఉద్దేశం ప్రభుత్వానికి లేదని.. అందుకే ప్రత్యేక డిస్కం ఏర్పాటు చేస్తుందని.. దీనికి సౌర విద్యుత్ ఉపయోగించుకుంటుందని.. సౌర విద్యుత్ ద్వారా కనీసం ఐదారు గంటలు కూడా విద్యుత్తు ఉండదని ఆయన అన్నారు. రైతులకు విద్యుత్ ఇవ్వడంలో ఎరువులు ఇవ్వడంలో విత్తనాలు ఇవ్వడంలో ధాన్యం కొనుగోలు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆయన విమర్శించారు. రేవంత్ రెడ్డి హిట్లర్ గా చెప్పుకుంటున్నారని ఆయన పాలన ప్రజలు అంతం చేస్తారని, మేడిగడ్డ బ్యారేజీ మరమ్మత్తులు కావాలని ఎన్ని రోజులు ఆలస్యం చేశారని ఇప్పుడు పనులు మొదలు పెడుతున్నారని అవి పూర్తి అయ్యేసరికి వచ్చే ఖరీఫ్ రవి కూడా పూర్తవుతుందని రైతాంగం తీవ్రంగా నష్టపోతుందని హరీష్ రావు అన్నారు. వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని.. గ్రామాల్లోకి వెళితే రైతులంతా కాంగ్రెస్ పోవాలి కెసిఆర్ రావాలి అని అంటున్నారని అన్నారు. హుజురాబాద్ గులాబీ పార్టీ అడ్డ అని, ఇక్కడ జరిగిన అన్ని ఎన్నికల్లోను బి ఆర్ ఎస్ పార్టీ గెలుపొందిందని గుర్తు చేశారు. ప్రభుత్వం పెట్టే అక్రమ కేసులకు భయపడవద్దని కార్యకర్తలకు అండగా బిఆర్ఎస్ పార్టీ ఉంటుందని స్పష్టం చేశారు. పార్టీ సభ్యత్వ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున విజయవంతం చేయాలని, సభ్యత్వ నమోదు ఆన్లైన్లోనే జరుగుతుందని, ప్రతి పోలింగ్ బూత్ కు ఇద్దరిని ఎంపిక చేసి ఇందుకోసం శిక్షణ ఇస్తామని హరీష్ రావు వెల్లడించారు. ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ.. హుజురాబాద్ డంపింగ్ యార్డ్ అంశం పై ప్రభుత్వం స్పష్టమైన ఉత్తర్వులు విడుదల చేయాలని లేకుంటే ప్రభుత్వాన్ని నిలదీస్తామని హెచ్చరించారు. కాంగ్రెస్ నాయకులు డంపింగ్ యార్డ్ రద్దు చేస్తున్నట్టు ప్రకటించి దీక్షలను విరమింప చేశారని కానీ ఇప్పటివరకు ప్రభుత్వం అధికారికంగా ఎలాంటి ప్రకటన చేయలేదని దీనిపై వెంటనే ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేయాలని కౌశిక్ రెడ్డి డిమాండ్ చేశారు. హుజురాబాద్ లో వరి ధాన్యం కొనుగోలు చేయడం లేదని అలాగే యూరియాను కూడా సరఫరా చేయడం లేదని మొక్కలను కూడా కొనుగోలు చేయడం లేదని కౌశిక్ రెడ్డి ఆరోపించారు. కార్యకర్తలు కేసులకు భయపడవద్దని వారికి అండగా కేసీఆర్ కేటీఆర్ హరీష్ రావు ఉంటారని ఆయన స్పష్టం చేశారు. గడచిన రెండున్నర సంవత్సరాలలో కాంగ్రెస్ ప్రభుత్వం తట్టెడు మట్టి కూడా తీయలేదని కౌశిక్ రెడ్డి విమర్శించారు. కార్యకర్తలు హరీష్ రావు పర్యటనలో ఆయనతో సెల్ఫీలు దిగేందుకు పోటీపడ్డారు. హరీష్ రావు పర్యటన ఆద్యంతం ఉత్సాహంగా సాగింది. గులాబీ సభ ఆ పార్టీ శ్రేణుల్లో జోష్ నింపింది.



## నూతన దంపతులను ఆశీర్వదించిన డా. దుర్గం నగేష్

**(అరికిల్ల జయకుమార్, ప్రజా తీర్పు, మంచిర్యాల మండల్) జూన్ 12**

మంచిర్యాల జిల్లా ఊరు శ్రీరాంపూర్‌కు చెందిన కామెర రాజం లక్ష్మీ (లేట్) దంపతుల కుమారుడు విజయ్ సుజాతల వివాహ వేడుకలు శుక్రవారం బొక్కలగుట్ట గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు సమత సైనిక్ దళ్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, సమత ఫౌండేషన్ చైర్మన్ డా.దుర్గం నగేష్ తమ సభ్యుడు రామ టెంకి విశ్వనాథ ప్రతాప్ తో కలిసి హాజరై నూతన దంపతులను ఆశీర్వదించి వివాహ మహోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా డా. దుర్గం నగేష్ మాట్లాడుతూ.. నూతన దంపతుల దాంపత్య జీవితం ఆనందమయంగా, ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో కొనసాగాలని ఆకాంక్షించారు. పరస్పర ప్రేమాభిమానాలు, అవగాహనతో కుటుంబ విలువలను కాపాడుకుంటూ సమాజానికి ఆదర్శప్రాయమైన దంపతులుగా ఎదగాలని సూచించారు.వివాహం అనేది రెండు మనసులను, రెండు కుటుంబాలను కలిపే పవిత్ర బంధమని పేర్కొన్న ఆయన.. జీవితంలోని ప్రతి సందర్భంలో ఒకరికొకరు అండగా నిలుస్తూ ముందుకు సాగాలని నూతన వధూవరులకు సూచించారు. ఈ వివాహ వేడుకల్లో పెళ్లి కుమారుడి కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు.



## జీఆర్‌పీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల భైంసాలో అడ్మిషన్ డ్రైవ్ సమీక్షా సమావేశం

**(కపిల్ వాగ్మారే సీఆర్ కే,ప్రజా తీర్పు భైంసా) జూన్ 12**

ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా జీఆర్‌పీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, భైంసాలో జూన్ 6 నుండి 12 వరకు నిర్వహించిన అడ్మిషన్ డ్రైవ్ కార్యక్రమంపై శుక్రవారం సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కళాశాల ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ డా. రఘునాథ్ మాట్లాడుతూ, గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల విద్యార్థులకు ఉన్నత విద్య అవకాశాలను చేరవేయడమే లక్ష్యంగా అడ్మిషన్ డ్రైవ్‌ను నిర్వహించినట్లు తెలిపారు. అడ్మిషన్ల పెంపు కోసం అధ్యాపక బృందాలు వివిధ పాఠశాలలను సందర్శించి విద్యార్థులు, తల్లిదండ్రులకు ఉన్నత విద్య ప్రాధాన్యత, ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అందుబాటులో ఉన్న కోర్సులు, సౌకర్యాలపై అవగాహన కల్పించినట్లు పేర్కొన్నారు. అలాగే కరపత్రాల పంపిణీ, పోస్టర్ల ప్రదర్శన, సోషల్ మీడియా ప్రచారం, గ్రామాల్లో అవగాహన ర్యాలీలు నిర్వహించినట్లు తెలిపారు. అడ్మిషన్ ఇన్‌చార్జ్ డా. జె. భీమారావు మాట్లాడుతూ, కళాశాలలో అందుబాటులో ఉన్న డిగ్రీ కోర్సులు, ఉపకార వేతనాలు, మౌలిక వసతులు మరియుఉపాధి,అవకాశాలపై విస్తృత ప్రచారం చేపట్టినట్లు వివరించారు. ఐక్యూఏసీ కోఆర్డినేటర్ డా.యు. రవికుమార్ కళాశాలలో నాణ్యమైన విద్య అందించేందుకు చేపడుతున్న కార్యక్రమాలను వివరించారు. ఈ సమీక్షా సమావేశంలో సీనియర్ అధ్యాపకులు డా. ఎం. శంకర్, డా. ఆర్. రాజు, డా. ఓం ప్రకాష్, డా. సంతోష్, డా. కల్పన, డా. నాహెదా, సురేందర్, దివ్య, శ్రావణ్య, ముత్యం తదితరులు పాల్గొని ప్రచార కార్యక్రమాల ఫలితాలు, అడ్మిషన్ల పురోగతిని సమీక్షించి భవిష్యత్ కార్యాచరణపై చర్చించారు.ఈ సందర్భంగా జూన్ 15న కళాశాలలో ఎం.ఏ. ఇంగ్లీష్ మరియు ఎం.కామ్ పీజీ కోర్సులపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం.నిర్వహించనున్నట్లు తెలిపారు.ఆసక్తి గల విద్యార్థులు, తల్లిదండ్రులు ఈ కార్యక్రమంలో పాల్గొనికోర్సుల వివరాలు తెలుసుకోవాలని సూచించారు.కళాశాలలో డిగ్రీ ప్రవేశాలు,కొనసాగుతున్నందున అర్హులైన విద్యార్థులు వెంటనే అడ్మిషన్ పొందాలని కళాశాల ప్రిన్సిపాల్ కోరారు.



## ఘనంగా వెల్కమ్ బ్యాక్ టు స్కూల్ కార్యక్రమం నిర్వహించిన గీతాంజలి విద్యా సంస్థ

**నర్సంపేట జూన్ 12 (ప్రజా తీర్పు )**

ఎన్నెన్నో ఆశలతో తల్లిదండ్రులు తమ పిల్లలను పాఠశాలకు పంపించి విద్యను అభ్యసించి వారు ఉత్తమ విద్యార్థులుగా రాణించాలని ఎన్నో కలలు కంటుంటారు వారి కలలని తన కలలుగా భావించే గీతాంజలి విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ వేములపల్లి సుబ్బారావు వినూత్నమైన పద్ధతిలో గీతాంజలి డీజీ ప్రైమరీ పాఠశాలలో వెల్కమ్ బ్యాక్ టూ స్కూల్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించి ఔరా అనిపించారు. విద్యార్థుల తల్లిదండ్రుల మనోవాంఛను తీర్చేలా పండితుల సమక్షంలో కార్యక్రమాన్ని ప్రారంభించి వారి తల్లిదండ్రులకు శుభసూచకాన్ని పరిచయం చేశారు అనంతరం నూతన విద్యార్థులచే అక్షరాభ్యాసం సరస్వతి మాత పూజ అనంతరం జరిపించి వారి ఆనందానికి పాత్రులయ్యారు. ఈ కార్యక్రమంలో గీతాంజలి విద్యాసంస్థల డైరెక్టర్లు,ప్రిన్సిపాల్స్ పాల్గొని కార్యక్రమాన్ని ఆద్యంతం సజావుగా జరిగేలా బాధ్యత వహించారు. అక్షరాభ్యాసం అనంతరం ఈ నూతన సంవత్సరం విద్యను అభ్యసించడానికి వచ్చిన విద్యార్థులు వారికి విద్యా బుద్దులు నేర్పించే గురువులను సబ్జెక్ట్ ల వారిగా కలుసుకొనే పరిచయ కార్యక్రమంలో విద్యార్థులు ఉల్లాసంగా పాల్గొని వారి గురువుల పేర్లను వారు విషయాన్ని ఆసక్తిగా తెలుసుకొని వారి ఆత్మీయ పలకరింపుకు చిన్నారి విద్యార్థులు పులకరించిపోయారు.ఈ కార్యక్రమానికి హాజరైన విద్యార్థుల తల్లిదండ్రులు వేద పాఠశాలకు వచ్చామా అనేటువంటి అనుభూతిని మేము పొందామని ఇక్కడి వాతావరణం ఎంతో ఆహ్లాదకరంగా ఉందని ముఖ్యంగా ఉపాధ్యాయినీ ఉపాధ్యాయుల ఆత్మీయ పలకరింపు మనసుకు ఎంతో హాయిని ప్రశాంతతను ఇచ్చిందని ఇలాంటి విద్యా సంస్థలో మా పిల్లల్ని చదివించడం ఎంతో నమ్మకాన్ని ఇచ్చిందని ఈ సందర్భంగా తెలియజేశారు.



## షార్ట్ సర్క్యూట్ తో దగ్ధమైన ఇల్లు..

### దాదాపు 8 నుండి 10 లక్షల ఆస్తి నష్టం..

**(కుమారస్వామి ప్రజాతీపు జగిత్యాల రూరల్) జూన్12**

జగిత్యాల పట్టణంలోని స్థానిక మోచి బజార్ 40 వ వార్డులో గల రాచర్ల గంగాధర్ కు చెందిన పెంకుటి ఇల్లు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కు గురైఅగ్నికి ఆహుతి అయింది. ఈ ప్రమాదంలో ఐదు లక్షల వరకు కుట్టు మిషన్లు, మరియు ఇతర సామాగ్రి కాలి బూడిదవ్వగా దాదాపు8 నుండి 10 లక్షల వరకు ఆస్తి నష్టం జరిగిందని బాధితుడు వాపోయాడు..ఈ ప్రమాదం సంభవించిన సమయంలో ఉదయం కావడం వలన ఇంట్లో ఎవరూ లేకపోవడం వలన ఎలాంటి ప్రాణ నష్టం సంభవించలేదు అందువలన పెద్ద ప్రమాదం తప్పింది.. లేకపోతే ఇంకా పెద్ద మొత్తంలో ఆస్తి నష్టం తోపాటు ప్రాణం నష్టం జరిగేది అని బాధితుడు వాపోతున్నాడు.. ప్రభుత్వం తక్షణమే స్పందించి తమను ఆదుకోవాలని విన్నవించుకున్నాడు.. ఇదిలా ఉండగా అగ్ని ప్రమాదం జరిగిన వీధిలోకి కనీసం ఫైర్ ఇంజన్ కూడా పోయే విధంగా రోడ్డు వెడల్పు లేకపోవడం ఇక్కడ గమనించాల్సిన అంశం... ప్రభుత్వం బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలి.. అడువాల జ్యోతి..ఇదిలా ఉండగా బాధిత కుటుంబాన్ని ప్రభుత్వమే ఆదుకోవాలి వారిది నిరుపేద కుటుంబం కావున తక్షణమే ఆర్థిక సహాయం అందించాలి.. అని మాజీ మున్సిపల్ చైర్ పర్ ,స్థానిక కౌన్సిలర్ అడవాల జ్యోతి అన్నారు.. బాధితులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ప్రభుత్వం నుండి అన్ని విధాలుగా సహాయం అందించేందుకు తమ వంతుగా కృషి చేస్తామని ఆమె బాధిత కుటుంబానికి భరోసా ఇచ్చారు.



## నిబంధనల ప్రకారం ఎరువుల విక్రయాలు నిర్వహించాలి

### ఏడిఏ అంజని మిశ్రా

**మంథని, జూన్ 12 (ప్రజాతీర్పు)**

మంథని మండలం సూరయ్యపల్లి రైతు వేదికలో గురువారం ఎరువుల డీలర్లతో సమావేశం నిర్వహించారు. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమావేశంలో రైతులకు నాణ్యమైన ఎరువులు, విత్తనాలు అందించడంతో పాటు ప్రభుత్వ నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలని డీలర్లకు సూచించారు. ఈ సందర్భంగా మంథని ఏడిఏ అంజని మిశ్రా మాట్లాడుతూ... ప్రతి రైతు తప్పనిసరిగా ఫార్మర్ రిజిస్టర్ చేయించుకోవాలని తెలిపారు. ఫార్మర్ రిజిస్టర్ నమోదు చేసిన రైతులకు మాత్రమే యూరియా అందుబాటులో ఉంటుందని స్పష్టం చేశారు. ప్రస్తుత ఎల్‌నినో ప్రభావం కారణంగా వర్షాభావ పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉన్నందున రైతులు స్వల్పకాలిక పంటలను సాగు చేయాలని సూచించారు. అలాగే పంటలకు అవసరమైన మేరకే ఎరువులను వినియోగించి ఖర్చులను తగ్గించుకోవాలని తెలిపారు. ఎరువుల డీలర్లు ప్రభుత్వ నిబంధనల మేరకు రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు అందించాలని సూచించారు. దుకాణాల్లో స్టాక్ బోర్డులు తప్పనిసరిగా ప్రదర్శించాలని, స్టాక్ రిజిస్టర్లు, బిల్ బుక్స్, విక్రయ వివరాలను ఎప్పటికప్పుడు సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు. ఎరువుల నిల్వలు, విక్రయాలపై అధికారులు నిరంతరం తనిఖీలు నిర్వహిస్తారని తెలిపారు. మంథని మండల వ్యవసాయ అధికారి నవ్య మాట్లాడుతూ... రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా డీలర్లు సహకరించాలని కోరారు. రైతులకు సరైన సమాచారం అందిస్తూ నిబంధనల ప్రకారం విక్రయాలు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మంథని ఏడిఏ అంజని మిశ్రా, మండల వ్యవసాయ అధికారి నవ్యతో పాటు మంథని మండలానికి చెందిన ఎరువుల డీలర్లు పాల్గొన్నారు.

## మోదీ 12 ఏళ్ల పాలనతో విశ్వవేదికపై భారత్ ప్రతిష్ఠ పెరిగింది

- అన్ని రంగాల్లో దేశం అభివృద్ధి పథంలో పయనం
- బీజేపీ నేతలు గొట్టిముక్కుల సురేష్ రెడ్డి, నరెడ్ల ప్రవీణ్ రెడ్డి




**(దుర్గం నగేష్, ప్రజా తీర్పు పెద్దపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్), జూన్ 12**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో గత 12 సంవత్సరాలుగా దేశం అన్ని రంగాల్లో విశేష పురోగతి సాధించి, ప్రపంచ వేదికపై భారత్ ప్రతిష్ఠను మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లిందని బీజేపీ రాష్ట్ర నాయకులు గొట్టిముక్కుల సురేష్ రెడ్డి, బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు నరెడ్ల ప్రవీణ్ రెడ్డి పేర్కొన్నారు. పెద్దపల్లి బీజేపీ జిల్లా కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. 2014లో అవినీతి, విధానపరమైన స్థబ్దతతో ఉన్న దేశాన్ని నేడు ప్రపంచంలో ఐదవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దిన ఘనత మోదీ ప్రభుత్వానిదేనని అన్నారు. సమీప భవిష్యత్తులో భారత్ ప్రపంచంలోనే మూడవ అతిపెద్ద ఆర్థిక శక్తిగా అవతరించనుందని విశ్వాసం వ్యక్తం చేశారు. యువత సాధికారతకు ప్రాధాన్యం ఇస్తూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న స్టార్టప్ ఇండియా, డిజిటల్ ఇండియా వంటి కార్యక్రమాల ద్వారా లక్షలాది మంది యువతకు ఉపాధి, స్వయం ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయని తెలిపారు. 'ఆత్మనిర్భర్ భారత్' కార్యక్రమం ద్వారా రక్షణ రంగంలో స్వదేశీ తయారీ పెరిగి, భారత్ ఆయుధాల ఎగుమతి దేశంగా ఎదుగుతోందని పేర్కొన్నారు. అయోధ్యలో శ్రీరామ మందిర నిర్మాణం కోట్లాది భారతీయుల చిరకాల ఆకాంక్షను నెరవేర్చిందని, దేశ సంస్కృతి, సంప్రదాయాలకు అంతర్జాతీయ స్థాయిలో కొత్త గుర్తింపు లభించిందని అన్నారు. అంతరిక్ష రంగంలో చంద్రయాన్ విజయాలు, గగన్‌యాన్ వంటి ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టులతో ప్రపంచ దేశాల దృష్టి భారత్ వైపు మళ్లిందని తెలిపారు. దేశవ్యాప్తంగా జాతీయ రహదారుల విస్తరణ, వందే భారత్ రైళ్ల ప్రారంభం, మెట్రో రైలు వ్యవస్థల అభివృద్ధి, విమానాశ్రయాల విస్తరణతో మౌలిక వసతుల రంగంలో విప్లవాత్మక మార్పులు చోటుచేసుకున్నాయని వివరించారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన, ఆయుష్మాన్ భారత్, ఉచిత ఆహార ధాన్యాల పంపిణీ, జల్ జీవన్ మిషన్, పీఎం కిసాన్, ముద్ర యోజన వంటి సంక్షేమ పథకాల ద్వారా పేదలు, రైతులు, మహిళలు, యువతకు ప్రత్యక్ష లబ్ధి చేకూరుతోందని పేర్కొన్నారు. డిజిటల్ చెల్లింపుల్లో యూపీఐ ప్రపంచానికి ఆదర్శంగా నిలిచిందని, డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్ (డీబీటీ) విధానం ద్వారా అవినీతికి అడ్డుకట్ట పడుతూ ప్రభుత్వ ప్రయోజనాలు నేరుగా లబ్ధిదారుల ఖాతాలకు చేరుతున్నాయని చెప్పారు. దేశ భద్రత, ఆర్థికాభివృద్ధి, సంక్షేమం, మౌలిక వసతులు, సాంకేతికత, మహిళా సాధికారత, రైతు సంక్షేమం తదితర రంగాల్లో కేంద్ర ప్రభుత్వం సాధించిన విజయాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు పార్టీ శ్రేణులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. అలాగే, "వికసిత భారత్--2047" లక్ష్య సాధనలో ప్రతి భారతీయుడు భాగస్వామి కావాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా కన్వీనర్ శివంగారి సతీష్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు అమరాగాని ప్రదీప్ కుమార్, దాడి సంతోష్, కందుల శ్రీనివాస్, బెజ్జంకి దిలీప్, రామగిరి అఖిల్, బుతాగడ్డ రాజ్‌కుమార్, రాజేందర్ రెడ్డి, పెంజర్ల ఐలయ్య, రగుల రాజ్‌కుమార్ తదితర పార్టీ నాయకులు, యువమోర్చ ప్రతినిధులు పాల్గొన్నారు.



# మితిమీరిన వేగం శృతి తప్పి ట్రాక్టర్ బోల్తా

## పదిరే బ్రిడ్జిపై నుంచి కింద పండ ఇసుక ట్రాక్టర్


**ఎల్లారెడ్డిపేట జూన్ 12 (ప్రజా తీర్పు ప్రతినిధి)**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం పదిరే గ్రామం నుంచి ఓ డ్రైవర్ ఇసుక ట్రాకర్ ను మితి మిరిన వేగంతో నడుపుతూ ట్రాక్టర్ ను పదిరే బ్రిడ్జి పై నుంచి బోల్తా కోటించిన వైనం శుక్రవారం చోటు చేసుకున్నది.సద్ది మహేందర్ రెడ్డి తన ఇసుక ట్రాక్టర్ లో ఇసుక రవాణా చేసేందుకు అనుమతి తీసుకొని తన డ్రైవర్ ద్యారా ఇసుక రవాణా చేస్తున్నాడు. పదిరే వాగు నుంచి ఎల్లారెడ్డిపేటకు వస్తుండగా బ్రిడ్జి వద్ద ట్రాక్టర్ అదుపుతప్పి బోల్తా కోటి సుమారు 15 ఫీట్ల లోతులో పడ్డది. ఈ ప్రమాదంలో డ్రైవర్ కు ఎలాంటి ప్రమాదం జరగకపోగా ట్రాక్టర్ పూర్తిగా ధ్వంసం అయింది. జెసిబి సహాయంతో ట్రాక్టర్ ను బయిటకు తీశారు. కొంతమంది ట్రాక్టర్ డ్రైవర్లు ఇసుక వాహనాలు మితిమీరిన వేగంతో నడుపుతున్నారని రోడ్డు వెంట వెళ్లే వాహనదారుల ఆరోపించారు.స్థానిక పోలీసులు వీరి వేగాన్ని అదుపు చేయకుంటే ఎదుటివారి ప్రాణాలు తీసేటట్టు ఉన్నారని విమర్శలు వినిపిస్తున్నాయి.

# బడి బాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

## గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు దేశీరాం నాయక్


**కురవి జూన్ 12 (ప్రజా తీర్పు విలేఖరి)**



శుక్రవారం నాడు కురవి మండల కేంద్రంలోని గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల నందు గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ దేశిరాం నాయక్ అధ్యక్షతన పి యం ఆర్ సి స్టాఫ్ అలాగే జిల్లా లోని అన్ని ఆశ్రమ పాఠశాల హెడ్మాస్టర్లు, హాస్టల్ వెల్ఫేట్ ఆఫీర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారి మాట్లాడు తూ... గిరిజన విద్యాల యాల్లో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన విద్య మరియు మెనూ ప్రకారం చక్కటి భోజనం అందించి వారి ఉజ్వాల భవిష్యత్తుకు బంగారు బాట వేయాలని తెలిపారు.బడి బాట కార్యక్రమంలో భాగంగా ప్రధానోపాధ్యాయులు హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్లు మరియు ఉపాధ్యాయులు క్షేత్రస్థాయిలో గ్రామ గ్రామాన విస్తృతంగా తిరిగి నమోదు చేపించాలని అన్నారు.ఈ విద్యా సంవత్సరం వందకు వందశాతం పదో తరగతి ఫలితాలు సాధించాలని అందుకు తగిన ప్రణాళికలు ఇప్పటినుంచే తయారు చేసుకోవాలని తెలిపారు.తదనంతరం ఈ మధ్య రిటైర్ అయిన మరియు బదిలీపై వెళ్లిన వారిని అందరి సమక్షంలో సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఏసీఎంఓ డి.రాములు, డిప్యూటీ డి ఇ ఓ డి. సారయ్య,జిసిడిఓ కె.విజయ, ఎస్ ఓ సి హెచ్. కొమ్మాలు, డిఆర్పి శ్రీకాంత్,అకౌంటెంట్ జే.సుహాసిని, స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.బాబు, వార్డెన్ బి.పద్మ మరియు అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

# రామడుగు మోడల్ స్కూల్ విద్యార్థినికి రాష్ట్రస్థాయి ప్రథమ ర్యాంకు

**రామడుగు, జూన్ 12 (ప్రజాతీర్పు ప్రతినిధి)**



ప్రభుత్వ విద్యాసంస్థల్లోనూ నాణ్యమైన విద్య అందుతుందనే విషయాన్ని మరోసారి రుజువు చేస్తూ రామడుగు మోడల్ స్కూల్ విద్యార్థిని కడారి రిష్మిత రాష్ట్రస్థాయిలో ప్రథమ ర్యాంకు సాధించి మోడల్ స్కూల్ కు, మండలానికి గర్వకారణంగా నిలిచింది. ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం పరీక్షల్లో మొత్తం 470 మార్కులకు గాను 469 మార్కులు సాధించిన రిష్మిత అసాధారణ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయిలో మొదటి ర్యాంకు సాధించినట్లు మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ఆడెపు మనోజ్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ కోల రమేష్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామీణ ప్రాంతానికి చెందిన ఓ ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని ఈ స్థాయిలో ప్రతిభ కనబరచడం అభినందనీయమని, ప్రభుత్వ పాఠశాలల్లో కూడా కార్పొరేట్ స్థాయి విద్య అందుతోందనడానికి ఇది నిదర్శనమని వారు పేర్కొన్నారు. విద్యార్థిని సాధించిన ఈ ఘనతకు ఉపాధ్యాయుల కృషి, తల్లిదండ్రుల సహకారం, విద్యార్థిని పట్టుదల కారణమని అన్నారు. ఈ సందర్భంగా కడారి రిష్మితను ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్‌తో పాటు ఉపాధ్యాయులు ప్రత్యేకంగా అభినందించి, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. రిష్మిత సాధించిన విజయం ఇతర విద్యార్థులకు ఆదర్శంగా నిలుస్తుందని వారు తెలిపారు.

# తగ్గిన విదేశీ మారకం నిల్వలు

## 711 మిలియన్ డాలర్లు కరిగిపోయి 681.61 బిలియన్ డాలర్లకు..



దేశీయ మారకం నిల్వలు కరిగిపోతున్నాయి. ఈ నెల 5తో ముగిసిన వారాంతానికిగాను ఫారెక్స్ రిజర్వులు 711 మిలియన్ డాలర్లు తరిగిపోయి 681.610 బిలియన్ డాలర్లకు పడిపోయాయని రిజర్వు బ్యాంక్ తన వారాంతపు సమీక్షలో వెల్లడించింది. విదేశీ కరెన్సీ రూపంలో రిజర్వులు తగ్గుముఖం పట్టడం ఇందుకు కారణమని తెలిపింది. అంతక్రితంవారంలో రిజర్వులు 938 మిలియన్ డాలర్లు ఎగబాకి 682.321 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయి. విదేశీ కరెన్సీ రూపంలో ఉన్న నిల్వలు 2.704 బిలయన్ డాలర్లు తరిగిపోయి 543.444 బిలియన్ డాలర్లకు పడిపోయాయని తెలిపింది. ఇదే సమయంలో గోల్డ్ రిజర్వులు 1.975 బిలియన్ డాలర్లు పెరిగి 114.575 బిలియన్ డాలర్లకు చేరుకోవడం విశేషం.

# ఆ భూమి మాకు ఇట్టు ఎమ్మార్వో కార్యముందు నిరసన..వినతి పత్రం

## బాధిత కుటుంబనికి మద్దతుగా గ్రామస్తులు, సర్పంచ్

**ఎల్లారెడ్డిపేట జూన్ 12 (ప్రజాతీర్పు ప్రతినిధి)**



రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం అక్క పెల్లి గ్రామానికి చెందిన నేదూరి దేవయ్య కుటుంబానికి న్యాయం చేయాలని కోరుతూ అక్కపల్లి సర్పంచ్ మాదాసు స్రవంతి,బాబు ఆధ్వర్యంలో ఉప సర్పంచ్ వార్డు సభ్యులతో పాటు వివిధ కులాలకు చెందిన ప్రజలు అందరూ కలిసి ఎమ్మార్వో కార్యముందు శుక్రవారం నిరసన చేసి డిప్యూటీ తాసిల్దార్ వేణుకు వినతిపత్రం ఇచ్చారు. గ్రామానికి చెందిన నేదూరి దేవయ్యకు నలుగురు కూతుళ్లు ఉన్నారు. వ్యవసాయం చేసుకొని జీవిస్తారు.ఈ మధ్యనే దేవయ్య తాటి చెట్టు పైనుండి జారీ కిందపడి చావు బ్రతుకుల మధ్య కొట్టుమిట్టాడుతున్నాడు. హైదరాబాదులోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. దేవయ్య కు ముగ్గురు అన్నదమ్ములు ఉండగా చిన్న తమ్ముడు రాజు గతంలో అనారోగ్యంతో మరణించాడు. అందరూ పొత్తుల ఉన్న సమయంలోనే అక్క పెల్లి గ్రామానికి చెందిన చెట్కూరి రమేష్ గౌడ్, తండ్రి నారాయణ గౌడ్ దగ్గర 75 సర్వే నెంబర్ లోని వ్యవసాయభూమిని కొనుగోలు చేసి దాన్ని కులపెద్దల సమక్షంలో వాటాలుగా తేదీ 27 - 11- 2012 తేదీన పంచుకున్నారు, తమ నాన్నగారి వాటా కింద మా నాన్నగారి రెండో తమ్ముడు అయినా నేదూరి శ్రీనివాస్ కు 1 లక్ష 10 వేల రూపాయలు నగదు చెల్లించామని నగదు చెల్లించినప్పటికీ తమకు రావలసిన వాటా వ్యవసాయ భూమిని శ్రీనివాస్ ఇవ్వడం లేదు మా తండ్రిగారి పేరుపై పట్టా మార్పిడి చేయకుండా మమ్మల్ని ఇబ్బందులకు గురి చేస్తున్నాడని వారు కన్నీటి పర్యంతమయ్యారు.ఈ విషయంపై గ్రామస్తులు కుల పెద్దలు పంచాయతీ నిర్వహించిన శ్రీనివాస్ వినకుండా మమ్ములను భయభ్రాంతులకు గురి చేస్తున్నాడని వచ్చిన పెద్ద మనుషులను కూడా దూషిస్తున్నాడని అలాగే ఆడపిల్లమైన మా అక్క చెల్లెలను బూతులు తిట్టుకుంటూ బెదిరిస్తున్నాడని వారు ఆరోపిస్తున్నారు.తేదీ 12-06 - 2026 రోజున ఉదయం అందాద 8:30 గంటల ప్రాంతంలో భూమిని దున్నటానికి వెళ్ళగా మా నాన్నగారి తమ్ముడు నేదూరి శ్రీనివాస్ తమను భూమిని దున్ననివ్వకుండా బూతులు తిట్టుకుంటూ ఆడపిల్లల మైన మమ్మల్ని చంపుతానని బెదిరించి పంపినాడని అతనితో తమకు ప్రాణభయం ఉందని వారు ఫిర్యాదులో పేర్కొన్నారు.శ్రీనివాస్ పై చట్టరీత్యా చర్యలు తీసుకుని తమకు రావలసిన వ్యవసాయ భూమి వాటా పట్టా మార్పిడి చేసి మాకు న్యాయం చేయాలని నేదూరి దేవయ్య,కూతుర్లు నేదూరి అనుష నేదూరి దివ్య, నేదూరి శృతి ,నేదూరి సంధ్య కోరుతున్నారు.



# యూ-విన్ పోర్టల్‌పై ప్రైవేట్ ఆసుపత్రుల సిబ్బందికి శిక్షణ

**(దుర్గం నగేష్, ప్రజా తీర్పు పెద్దపల్లి జిల్లా స్థాప రిపోర్టర్), జూన్ 12**

ప్రైవేట్ ఆసుపత్రులు యూ-విన్ పోర్టల్‌లో గర్భిణీ స్త్రీల నమోదు, నవజాత శిశువులకు అందించే టీకాల వివరాలను తప్పనిసరిగా నమోదు చేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. కె. ప్రమోద్ కుమార్ సూచించారు.జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయం ఆధ్వర్యంలో శుక్రవారం సమగ్ర జిల్లా అధికారుల సముదాయ భవనంలోని మినీ సమావేశ మందిరంలో ప్రైవేట్ ఆసుపత్రుల సిబ్బందికి యూ-విన్ పోర్టల్‌పై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, యూ-విన్ పోర్టల్ ద్వారా గర్భిణులు, శిశువుల ఆరోగ్య సేవలను మరింత సమర్థవంతంగా పర్యవేక్షించే అవకాశం ఉంటుందని తెలిపారు. పోర్టల్‌లో నమోదు ప్రక్రియ, డేటా ఎంట్రీ విధానం, సాంకేతిక అంశాలపై ప్రైవేట్ ఆసుపత్రుల సిబ్బందికి సమగ్ర అవగాహన కల్పించినట్లు పేర్కొన్నారు. ప్రతి అర్హులైన లబ్ధిదారుల వివరాలను ఎలాంటి తప్పిదాలు లేకుండా నమోదు చేయాలని సూచించారు. ఈ శిక్షణా కార్యక్రమాన్ని ప్రోగ్రామ్ అధికారి డా. బి. కిరణ్ కుమార్, వి.సి.సి.ఎం అఖిల నిర్వహించారు. కార్యక్రమంలో ప్రోగ్రామ్ అధికారి డా. బి. శ్రీరాములు పాల్గొని యూ-విన్ పోర్టల్ వినియోగం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రైవేట్ ఆసుపత్రుల సిబ్బంది పాల్గొన్నారు.

# లాజిస్టిక్స్ పాలసీతో మౌలిక వసతులకు పెద్దపీట

గ్లోబల్ లాజిస్టిక్స్ డెస్టినేషన్‌గా తెలంగాణను తీర్చిదిద్దేందుకు ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తున్నామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం ఎఫ్‌టీసీసీఐ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో 'ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ ఆన్ షిప్పింగ్ అండ్ లాజిస్టిక్స్ 2026'కు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ.. రాబోయే రోజుల్లో ఈ రంగంలో ఎదురయ్యే సవాళ్లను అధిగమిస్తూ, సరికొత్త అవకాశాలను అందిపుచ్చుకునేలా రాష్ట్రంలో 'ఫ్యూచర్ రెడీ ఎకో సిస్టం'ను చిత్తశుద్ధితో అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. ఎగుమతుల సన్నద్ధత సూచీలో తెలంగాణ ఎనిమిదో స్థానంలో నిలిచిందన్న ఆయన.. సముద్ర తీరం లేని రాష్ట్రాల (ల్యాండ్ లాక్డ్) జాబితాలో రెండో స్థానంలో ఉందన్నారు. మర్చండైజ్ ఎగుమతుల్లో దేశంలోనే ఏడో స్థానంలో నిలువడం తెలంగాణ పారిశ్రామిక వృద్ధికి నిదర్శనమని వివరించారు. 'తెలంగాణ రైజింగ్-2047' విజన్ లక్ష్యసాధనలో 'లాజిస్టిక్స్' రంగం కీలక పాత్ర పోషించేలా ప్రణాళికలు రూపొందించామని, తెలంగాణకు సముద్ర తీరం లేకపోవడాన్ని ఒక పరిమితి (లిమిటేషన్)గా కాకుండా, ఒక డిజైన్ అడ్వాంటేజ్‌గా మార్చుకుంటున్నట్టు వెల్లడించారు.



# పర్యావరణ పరిరక్షణలో అడవుల ప్రాధాన్యాన్ని గుర్తించాలి

- ప్రకృతి సంరక్షణలో విద్యార్థులు భాగస్వాములు కావాలి
- జిల్లా అటవీ రేంజ్ అధికారి టి. సతీష్ కుమార్

**(దుర్గం నగేష్ , ప్రజా తీర్పు పెద్దపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్), జూన్ 12**

పర్యావరణ పరిరక్షణలో అడవుల ప్రాధాన్యాన్ని విద్యార్థులు గుర్తించి ప్రకృతి సంరక్షణలో భాగస్వాములు కావాలని జిల్లా అటవీ రేంజ్ అధికారి టి. సతీష్ కుమార్ పిలుపునిచ్చారు.ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా శుక్రవారం పెద్దపల్లి జిల్లా అటవీ శాఖ ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణపై అవగాహన కార్యక్రమాలు, క్లీనింగ్ ప్రోగ్రామ్, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. పెద్దపల్లి ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో "పర్యావరణ పరిరక్షణలో అడవుల ప్రాధాన్యం" అనే అంశంపై విద్యార్థినులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కేదరేశ్వర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అడవుల వల్ల కలిగే ప్రయోజనాలు, పర్యావరణ సమతుల్యతను కాపాడటంలో వాటి కీలక పాత్ర, వాతావరణ మార్పులను ఎదుర్కోవడంలో అటవీ సంపద అవసరంపై అవగాహన కల్పించారు. విద్యార్థులు చిన్న వయస్సు నుంచే ప్రకృతి పట్ల బాధ్యతతో వ్యవహరించాలని, ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణలో తమ వంతు పాత్ర పోషించాలని టి. సతీష్ కుమార్ సూచించారు. వ్యాసరచన పోటీల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థినులకు బహుమతులు అందజేసి ప్రశంసా పత్రాలను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో మంథని అటవీ రేంజ్ అధికారి ఎం. వినయ్ నాయక్, తిరుపతి, కొమురయ్య, నరేష్, రహమతుల్లా, అటవీ శాఖ సిబ్బంది, కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

## కదంతొక్కిన సూచీలు.. 2 శాతానికి పైగా ఎగిసిన మార్కెట్లు

గత కొన్ని రోజులుగా తీవ్ర ఊగిసలాటలో కొనసాగిన దేశీయ స్టాక్ మార్కెట్లు ఒక్కసారిగా పుంజుకున్నాయి. అమెరికా-ఇరాన్ దేశాల మధ్య శాంతిచర్చలు కొలిక్కి వచ్చే అవకాశాలుండటం, అంతర్జాతీయ మార్కెట్లో క్రూడాయిల్ ధరలు దిగిరావడం మదుపర్లలో ఉత్సాహాన్నినింపింది. ఇరాన్‌తో యుద్ధం ముగిసినట్టు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించడంతో గ్లోబల్ మార్కెట్లు ర్యాలీ తీశాయి. ఫలితంగా దేశీయ మార్కెట్లు ప్రారంభం నుంచే లాభాల బాట పట్టి చివరి వరకు అదే ట్రెండ్‌ను కొనసాగించాయి. ఒక శలో 1,780 పాయింట్లు లాభపడిన 30 షేర్ల ఇండెక్స్ సూచీ సెన్సెక్స్ చివరికి మార్కెట్ ముగిసే సమయానికి 1,695.40 పాయింట్లు లేదా 2.30 శాతం అందుకొని 75,527.95 వద్ద నిలిచింది.

# జమ్మికుంటలో గులాబీ శ్రేణుల మహాసంగ్రామం

- సభలా మారిన బిఆర్ఎస్ సభ్యత్వ నమోదు అవగాహన సమావేశం

**జమ్మికుంట జూన్ 12 ప్రజాతీర్పు**



జమ్మికుంట పట్టణం ఏంపిఆర్ గార్డెన్స్‌లో బిఆర్ఎస్ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం, ఎస్ఐఆర్ ఓటర్ నమోదు ప్రక్రియపై అవగాహన కల్పించేందుకు ఏర్పాటు చేసిన సమావేశం ఘన విజయవంతమైంది. పార్టీ శ్రేణులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులతో సభా ప్రాంగణం గులాబీమయంగా మారింది.ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు, మాజీ మంత్రి జీవన్ రెడ్డి , హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్, సభ్యత్వ నమోదు నియోజకవర్గ ఇన్‌చార్జ్ రాకేష్ కుమార్, ఎర్రోళ్ల శ్రీనివాస్, గెల్లు శ్రీనివాస్ తదితరులు హాజరై పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ ప్రజల ఆత్మగౌరవం, స్వాభిమానానికి ప్రతీకగా బిఆర్ఎస్ పార్టీ నిలిచిందన్నారు. తెలంగాణ సాధన నుంచి రాష్ట్ర అభివృద్ధి వరకు ప్రతి అడుగులోనూ బిఆర్ఎస్ పాత్ర చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని పేర్కొన్నారు.రెండున్నరేళ్ల కాంగ్రెస్ పాలనలో తెలంగాణ అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందని ఆయన విమర్శించారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. గ్రామాల్లో అభివృద్ధి పనులు నిలిచిపోయాయని, రైతులు, యువత, మహిళలు, నిరుద్యోగులు తీవ్ర నిరాశలో ఉన్నారని అన్నారు.తెలంగాణను దేశంలోనే ఆదర్శ రాష్ట్రంగా తీర్చిదిద్దిన నాయకుడు కేసీఆర్ అని, సంక్షేమం--అభివృద్ధి రెండింటినీ సమన్వయం చేసిన పాలనను ప్రజలు మళ్లీ కోరుకుంటున్నారని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను గమనిస్తున్నారని, రానున్న రోజుల్లో గులాబీ జెండా మరింత బలంగా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.పార్టీ కోసం కష్టకాలంలోనూ అండగా నిలిచిన ప్రతి కార్యకర్తకు బిఆర్ఎస్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని కౌశిక్ రెడ్డి స్పష్టం చేశారు. కార్యకర్తల కష్టమే పార్టీ బలం అని, వారి త్యాగాలు ఎప్పటికీ వృథా కావని అన్నారు. గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు పార్టీ బలోపేతంలో ప్రతి కార్యకర్త భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు.హుజూరాబాద్ నియోజకవర్గ రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రస్తావిస్తూ, సీడ్ వరి, సాధారణ వరి రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పండించిన పంటకు గిట్టుబాటు ధర లేక రైతులు నష్టపోతున్నారని, మక్క కొనుగోళ్లు, యూరియా సరఫరా, సాగునీటి నిర్వహణలో ప్రభుత్వ వైఫల్యాలు స్పష్టంగా కనిపిస్తున్నాయని అన్నారు. దళితబంధు పెండింగ్ నిధులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేసిన ఆయన, బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రారంభించిన సంక్షేమ పథకాలను కొనసాగించకుండా ప్రజలను నిరాశపరచడం బాధాకరమన్నారు.అలాగే హుజూరాబాద్ డంపింగ్ యార్డ్ అంశంపై ప్రజలకు పూర్తి సమాచారం ఇవ్వాలని, ప్రజా సమస్యలను నిర్లక్ష్యం చేసే అధికారులను ప్రశ్నించడానికి బిఆర్ఎస్ ఎప్పుడూ వెనుకాడదన్నారు.కేసీఆర్ నాయకత్వంలో, హరీశ్ రావు ఆధ్వర్యంలో వివిధ కుల సంఘాల భవనాలకు శంకుస్థాపనలు చేసి అన్ని వర్గాల అభివృద్ధికి కృషి చేశామని గుర్తుచేశారు. తెలంగాణలో సమగ్ర అభివృద్ధి, సామాజిక న్యాయం, సంక్షేమమే బిఆర్ఎస్ లక్ష్యమని తెలిపారు.రానున్న రోజుల్లో పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఉద్యమ స్ఫూర్తితో ముందుకు తీసుకెళ్లాలని, ప్రతి గ్రామంలో గులాబీ జెండా మరింత బలంగా ఎగిరేలా కృషి చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.ప్రజల ఆశీర్వాదంతో బిఆర్ఎస్ పార్టీ మళ్లీ అధికారంలోకి రావడం ఖాయం... తెలంగాణ పునర్నిర్మాణానికి కేసీఆర్ నాయకత్వమే ప్రత్యామ్నాయం అని ప్రజలు నమ్ముతున్నారని పాడి కౌశిక్ రెడ్డి స్పష్టం చేశారు.

# రోడ్డు భద్రత అందరి బాధ్యత

- నిబంధనలు పాటించి ప్రమాదాలను నివారించాలి
- మంత్రి పొన్నం ప్రభాకర్
- హుస్నాబాద్‌లో 'అరైవ్--అలైవ్' రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం

**హుస్నాబాద్, జూన్ 12 (ప్రజా తీర్పు)**



ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ముగింపు కార్యక్రమంలో భాగంగా హుస్నాబాద్‌లోని తిరుమల గార్డెన్స్‌లో శుక్రవారం "అరైవ్--అలైవ్" రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పోలీసులు రోడ్డు నిబంధనలను ఉల్లంఘించడం వల్ల జరిగే ప్రమాదాలపై ప్రత్యేక అవగాహన కల్పించారు. ఓవర్ స్పీడ్, డ్రంక్ అండ్ డ్రైవ్, హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనాలు నడపడం, ట్రిపుల్ రైడింగ్, మొబైల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం వంటి కారణాలతో ప్రమాదాలు ఎలా సంభవిస్తున్నాయో వీడియోల ద్వారా ప్రజలకు వివరించారు. అలాగే డ్రగ్స్, గంజాయి వంటి మత్తు పదార్థాలు యువత జీవితాలను ఎలా నాశనం చేస్తున్నాయో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అత్యవసర పరిస్థితుల్లో గుండెపోటు బాధితులకు సీపీఆర్ ఎలా చేయాలో నిపుణుల ద్వారా ప్రదర్శన ఇచ్చి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రజలతో రోడ్డు భద్రతా నిబంధనలు పాటిస్తామని ప్రతిజ్ఞ చేయించారు. ఆటో డ్రైవర్లకు యూనిఫాంలు, వాహనదారుల సురక్షిత ప్రయాణం కోసం హెల్మెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... రహదారి భద్రత కోసం పోలీసు, రవాణా శాఖలు సంయుక్తంగా చేపడుతున్న "అరైవ్--అలైవ్" కార్యక్రమం రాజకీయాలకు అతీతమైన సామాజిక ఉద్యమమని అన్నారు. ఇంటి పెద్ద రోడ్డు ప్రమాదంలో మృతి చెందితే ఆ కుటుంబం ఎదుర్కొనే బాధ వర్ణనాతీతమని పేర్కొన్నారు. వేగంగా వాహనాలు నడపడం, నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేయడం, మొబైల్ ఫోన్ మాట్లాడుతూ వాహనం నడపడం, మద్యం సేవించి డ్రైవింగ్ చేయడం వల్లే అధిక శాతం ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. రోడ్డు ప్రమాదాలు ఎలా జరుగుతున్నాయో జిల్లా పోలీసు కమిషనర్ రష్మీ పెరుమాళ్ ఆధ్వర్యంలోని పోలీసులు ప్రజలకు కళ్లకు కట్టినట్లు చూపించారని అన్నారు. గతంలో జరిగిన రోడ్డు ప్రమాదాల్లో పలువురు ప్రముఖులు తమ కుటుంబ సభ్యులను కోల్పోయారని, ఆ బాధను మాటల్లో చెప్పలేమని మంత్రి పేర్కొన్నారు. డ్రగ్స్ బారిన పడిన యువత జీవితాలు ఎలా నాశనం అవుతున్నాయో సమాజం చూస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. తల్లిదండ్రులు పిల్లలపై నిరంతర పర్యవేక్షణ కలిగి ఉండాలని, వారు ఎటువంటి కార్యకలాపాల్లో పాల్గొంటున్నారో ప్రతిరోజూ గమనించాలని సూచించారు. పిల్లలు క్రమశిక్షణతో ఎదగడానికి కుటుంబాల పాత్ర ఎంతో కీలకమని చెప్పారు. రోడ్డు ప్రమాదం జరిగిన మొదటి గంటలో బాధితుడిని ఆసుపత్రికి తరలించి ప్రాణాలు కాపాడిన వారికి కేంద్ర ప్రభుత్వం రూ.25 వేల నగదు ప్రోత్సాహకంతో పాటు "రహవీర్ అవార్డు" అందజేస్తోందని తెలిపారు. ఏడాదిలో ఐదు సార్లు ఈ అవార్డు పొందే అవకాశం కూడా కల్పించారని చెప్పారు. ప్రజలు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, మొబైల్ ఫోన్ మాట్లాడాల్సి వస్తే వాహనాన్ని పక్కకు ఆపి మాట్లాడాలని, మద్యం సేవించిన తర్వాత వాహనాలు నడపకూడదని సూచించారు. డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు పూర్తిగా దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. హుస్నాబాద్‌ను రాష్ట్రంలోనే రోడ్డు భద్రతా నిబంధనలు పాటించే ఆదర్శ పట్టణంగా తీర్చిదిద్దాలని మంత్రి ఆకాంక్షించారు. ప్రమాదాలు జరిగిన తర్వాత లక్షల రూపాయలు ఖర్చు చేసి చికిత్స చేయించుకోవడం కంటే, ముందుగానే నిబంధనలు పాటించి ప్రమాదాలను నివారించడం ఉత్తమమని అన్నారు. రాబోయే వర్షాకాలంలో ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచి ప్రభుత్వ విద్యను మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హైమావతి, పోలీసు కమిషనర్ రష్మీ పెరుమాళ్, మున్సిపల్ చైర్‌పర్సన్ దండి లక్ష్మీ, హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతి రెడ్డి, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, ఆటో డ్రైవర్లు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.



## జాతీయ రహదారి పనులను అక్టోబర్ 2 నాటికి పూర్తి చేయాలి

మంత్రి పొన్నం ప్రభాకర్

**హుస్నాబాద్ జూన్ 1 2 ప్రజాతీర్పు)**

జాతీయ రహదారి పనులను అక్టోబర్ 2 నాటికి పూర్తి చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. హుస్నాబాద్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నేషనల్ హైవేస్ అథారిటీ అధికారులతో రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎల్కతుర్తి నుండి సిద్దిపేట వరకు నిర్మాణంలో ఉన్న జాతీయ రహదారి పెండింగ్ పనుల పురోగతిపై మంత్రి అధికారులను అడిగి తెలుసుకున్నారు. జాతీయ రహదారి నిర్మాణ పనులను వేగవంతం చేసి వచ్చే అక్టోబర్ 2వ తేదీ నాటికి పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. ఇందుకోసం ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించి, వచ్చే 100 రోజులను లక్ష్యంగా పెట్టుకుని పనులను పూర్తి చేయాలని సూచించారు. రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలను గుర్తించి అక్కడ అవసరమైన సూచిక బోర్డులు, హెచ్చరిక సంకేతాలు ఏర్పాటు చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. అలాగే జాతీయ రహదారికి ఇరువైపులా పచ్చదనం పెంపొందించేందుకు అటవీ శాఖ, పంచాయతీరాజ్ శాఖ అధికారులతో సమన్వయం చేసుకుని విస్తృత స్థాయిలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టాలని సూచించారు. జాతీయ రహదారి నిర్మాణ పనుల పురోగతిపై ప్రతి వారం వారీగా నివేదికలు సమర్పించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ నేషనల్ హైవేస్ అథారిటీ అధికారులను ఆదేశించారు. పనుల నాణ్యతతో పాటు నిర్దేశిత గడువులో పూర్తి చేయడంపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో నేషనల్ హైవేస్ అథారిటీ ప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.



## సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌పై మున్సిపాలిటీ ఉక్కుపాదం.. రూ.10 వేల జరిమానా

**కోరుట్ల, జూన్ 12 ప్రజాతీర్పు**

కోరుట్ల పట్టణంలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగంపై మున్సిపాలిటీ అధికారులు కఠిన చర్యలు చేపట్టారు. మున్సిపల్ కమిషనర్ వి. రాఘవేంద్ర ఆదేశాల మేరకు పట్టణంలోని టిఫిన్ సెంటర్లు, కిరాణా దుకాణాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. తనిఖీల సందర్భంగా వ్యాపార సంస్థల్లో వినియోగిస్తున్న సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువులను స్వాధీనం చేసుకుని, నిబంధనలు ఉల్లంఘించిన దుకాణాలకు మొత్తం రూ.10 వేల జరిమానా విధించారు. అలాగే వ్యాపారులకు ప్లాస్టిక్ వినియోగం వల్ల కలిగే పర్యావరణ నష్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కమిషనర్ వి. రాఘవేంద్ర మాట్లాడుతూ, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిస్థాయిలో నిలిపివేయాలని హెచ్చరించారు. నిబంధనలు పాటించని వారిపై భారీ జరిమానాలు విధించడంతో పాటు అవసరమైతే దుకాణాలను సీజ్ చేసే చర్యలు కూడా తీసుకుంటామని స్పష్టం చేశారు. అదేవిధంగా, ట్రేడ్ లైసెన్స్ రెన్యువల్ చేయని వ్యాపారులు వెంటనే లైసెన్స్ పునరుద్ధరణ చేసుకోవాలని సూచించారు. వ్యాపార కార్యకలాపాల ద్వారా వెలువడే చెత్తను తడి, పొడి, హానికర చెత్తగా వేరు చేసి మున్సిపల్ వాహనాలకు అందజేయాలని తెలిపారు. నిబంధనలు పాటించని వారిపై ఎస్‌డబ్ల్యూఎం--2026 చట్టం ప్రకారం జరిమానాలు విధిస్తామని హెచ్చరించారు. ఈ తనిఖీల కార్యక్రమంలో సానిటరీ ఇన్‌స్పెక్టర్లు రాజేంద్రప్రసాద్, ఇన్‌చార్జ్ సానిటరీ ఇన్‌స్పెక్టర్ అశోక్, రికార్డ్ అసిస్టెంట్ జగదీష్, జవాన్లు మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## అశ్వారావుపేట మండలంలో చదువులు గోరంత.. ఫీజులు కొండంత

- ప్రైవేటు స్కూళ్ల మాయాజాలం: నిబంధనలకు విరుద్ధంగా యాజమాన్యాల ఇష్టారాజ్యం
- నిద్ర నటిస్తున్న విద్యాశాఖ అధికారులు: పర్యవేక్షణ కరువై విలవిల్లాడుతున్న విద్యార్థుల భవిష్యత్తు
- పుస్తకాలు, యూనిఫామ్‌లలో భారీ కమీషన్లు: అర్హత లేని ఉపాధ్యాయులతో బట్టీ చదువులు

**భద్రాద్రి కొత్తగూడెం రూరల్, జూన్ 12(ప్రజా తీర్పు )**



మండలంలోని ప్రైవేటు విద్యాసంస్థలు విద్యాబుద్ధులు నేర్పే కేంద్రాలుగా కాకుండా, కాసులు కురిపించే వ్యాపార సామ్రాజ్యాలుగా మారిపోయాయనే విమర్శలు వినిపిస్తున్నాయి. "చదువులు గోరంత.. ఫీజులు కొండంత" అన్న చందంగా అశ్వారావుపేట మండలంలో ప్రైవేట్ స్కూళ్ల మాయాజాలం యథేచ్ఛగా సాగుతోందని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ నిబంధనలు, విద్యాశాఖ మార్గదర్శకాలను పట్టించుకోకుండా కొందరు ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు వ్యవహరిస్తున్నప్పటికీ, వాటిపై చర్యలు తీసుకోవాల్సిన అధికారులు మాత్రం మౌనంగా ఉండటం పట్ల ప్రజల్లో అసంతృప్తి వ్యక్తమవుతోంది.

### కమీషన్ల కక్కుర్తి.. తల్లిదండ్రులపై మోయలేని భారం

పాఠశాలల యాజమాన్యాలు కేవలం ట్యూషన్ ఫీజులతోనే సరిపెట్టకుండా డొనేషన్లు, ప్రత్యేక తరగతులు, డిజిటల్ ఫీజులు వంటి పేర్లతో అదనపు భారాన్ని మోపుతున్నాయనే ఆరోపణలు ఉన్నాయి. ప్రభుత్వ నిబంధనల ప్రకారం పాఠశాలలు వ్యాపార కార్యకలాపాలు నిర్వహించకూడదన్నా, పుస్తకాలు, నోట్‌బుక్స్, యూనిఫామ్‌లు, బెల్టులు, టైలు, షూస్ తదితర వస్తువులను తాము సూచించిన దుకాణాల్లోనే కొనుగోలు చేయాలని లేదా పాఠశాలలలోనే విక్రయించే కౌంటర్ల ద్వారా కొనాలని తల్లిదండ్రులపై ఒత్తిడి తెస్తున్నట్లు చెబుతున్నారు. మార్కెట్ ధరల కంటే అధిక ధరలకు వస్తువులు విక్రయిస్తూ, కొందరు యాజమాన్యాలు వ్యాపారులతో కుమ్మక్కై భారీ కమీషన్లు పొందుతున్నారనే ఆరోపణలు ఉన్నాయి. దీంతో విద్యాసంవత్సరం ప్రారంభంలోనే ఒక్కో విద్యార్థిపై వేల రూపాయల అదనపు భారం పడుతుండటంతో మధ్యతరగతి, పేద కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. ఒక తల్లిదండ్రి మాట్లాడుతూ, "ఫీజుల నియంత్రణ కమిటీలు పనిచేస్తున్నాయా లేదా అన్న సందేహం కలుగుతోంది. ప్రైవేట్ స్కూళ్లు అడిగినంత ఇవ్వలేక, పిల్లల చదువులు ఆపలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. అధికారులు వెంటనే స్పందించి నియంత్రణ చర్యలు చేపట్టాలి" అని కోరారు.

### అర్హతలేని బోధన.. బట్టీ చదువులతో విద్యార్థుల భవిష్యత్తు అంధకారం

ఆధునిక భవనాలు, ఏసీ తరగతి గదులు, ఆకర్షణీయమైన ప్రకటనలతో విద్యార్థులను ఆకర్షిస్తున్న కొన్ని ప్రైవేట్ పాఠశాలల్లో కనీస విద్యా ప్రమాణాలు పాటించడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. అర్హత కలిగిన బీఈడీ, డీఈడీ, టెట్ ఉత్తీర్ణులైన ఉపాధ్యాయులను నియమిస్తే అధిక వేతనాలు చెల్లించాల్సి వస్తుందనే కారణంతో, తక్కువ జీతాలకు అర్హతలు లేని వ్యక్తులను ఉపాధ్యాయులుగా నియమిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. దీంతో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందడం లేదని, సృజనాత్మక ఆలోచనలకు బదులుగా కేవలం పుస్తకాల్లోని అంశాలను బట్టీ పట్టించే విధానం పెరుగుతోందని విద్యావేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మార్కులు, ర్యాంకుల కోసం విద్యార్థులను ఒత్తిడికి గురిచేస్తూ వారి సహజ ప్రతిభను దెబ్బతీస్తున్నారనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

### అధికారుల ఉదాసీనత.. చర్యలు ఎప్పుడో?

మండలంలో ఇన్ని ఆరోపణలు, అక్రమాలు వెలుగులోకి వస్తున్నప్పటికీ సంబంధిత శాఖ అధికారులు సమగ్ర తనిఖీలు నిర్వహించకపోవడంపై ప్రజలు ప్రశ్నలు లేవనెత్తుతున్నారు. అనుమతులు లేని తరగతులు నిర్వహించడం, ఫీజుల వివరాలను బహిరంగంగా ప్రదర్శించకపోవడం, విద్యా ప్రమాణాలపై పర్యవేక్షణ లేకపోవడం వంటి అంశాలపై చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని తల్లిదండ్రులు అభిప్రాయపడుతున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి అశ్వారావుపేట మండలంలోని ప్రైవేట్ పాఠశాలల్లో ప్రత్యేక బృందాలతో తనిఖీలు నిర్వహించాలని, నిబంధనలు ఉల్లంఘిస్తున్న యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకుని సామాన్య ప్రజలకు న్యాయం చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు, ప్రజాసంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు.

## అమ్మ ఉపాధిహామీ కూలీ ..

# కూతురు ట్రిపుల్ ఐటీలో సంచలనం

- పూరి గుడిసే - చదువుల తల్లి ఆలయం
- కీర్తిని ఘనంగా సన్మానించిన నాయకులు

**భద్రాద్రి కొత్తగూడెం రూరల్, జూన్ 12(ప్రజా తీర్పు )**



మారుమూల గ్రామంలో ఒక నిరుపేద కుటుంబంలో జన్మించి కనీస వసతులు లేని పూరి గుడిసె చదువుల తల్లి ఆలయంగా మలుచుకొని పట్టుదల ఉంటే ఏదైనా సాధ్యమే అని నిరూపించింది నిరుపేద విద్యార్థి. అశ్వారావుపేట మండలంలోని నారాయణపురం కాలనీకి చెందిన కీర్తి అనే విద్యార్థిని బాసర ట్రిపుల్ ఐటీ ప్రవేశ పరీక్షలో ఆల్ ఇండియా స్థాయిలో 561వ ర్యాంకు సాధించి సంచలనం సృష్టించింది. ఈ అద్భుత విజయాన్ని పురస్కరించుకుని అశ్వారావుపేట మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు.. నారాయణపురంలోని కీర్తి నివాసానికి చేరుకొని విద్యార్థినిని, ఆమె తల్లిదండ్రులను ఘనంగా సన్మానించారు.

### ఉపాధి హామీ కూలీ కూతురు.. తల్లిదండ్రుల ఆశయం నెరవేర్చింది

సన్మానం అందుకున్న ఈ చదువుల కీర్తి యొక్క తల్లిదండ్రులు అత్యంత నిరుపేదలు. తింటానికి తిండి లేని సందర్భంలో మంచినీళ్లు త్రాగి పస్తులున్న రోజులు ఉన్నాయి. బిడ్డకు కష్టం తెలియకుండా కారం ముద్దలు తిన్న రోజులు కూడా ఉన్నాయని. రెక్కాడితే గానీ డొక్కాడని పరిస్థితుల్లో ఉపాధి హామీ, వ్యవసాయ కూలి పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నారు. ఆర్థిక ఇబ్బందులు ఎన్ని ఉన్నా కన్న బిడ్డ చదువుకు మాత్రం ఎప్పుడూ అడ్డు చెప్పలేదు. పాఠశాల లేని సమయాల్లో కీర్తి సైతం తల్లిదండ్రుల కష్టాన్ని చూస్తూ వారికి భారం కాకూడదనే ఉద్దేశంతో వ్యవసాయ కూలీ పనులకు వెళ్తూనే చదువు కొనసాగించింది. ఎటువంటి ప్రైవేట్ కోచింగ్‌లు, ప్రత్యేక ట్యూషన్లు లేకుండానే గురువులు నేర్పిన పాఠాలు, సొంత పట్టుదల, క్రమశిక్షణతో రాత్రింబవళ్లు శ్రమించి ఈ ఘన విజయాన్ని అందుకుంది. చిన్నప్పటి నుంచి తల్లిదండ్రులు పడుతున్న కష్టాన్ని స్వయంగా చూసిన కీర్తి, వారి త్యాగాలకు ప్రతి ఫలంగా దేశస్థాయి ర్యాంకు సాధించి తల్లిదండ్రుల ముఖాల్లో చిరునవ్వులు పూయించింది.

### ప్రతిభకు పట్టం.. అండగా నిలిచిన నాయకులు

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, అశ్వారావుపేట మండలానికి కీర్తి ఇంతటి మంచి పేరు తీసుకురావడం గర్వకారణమన్నారు. విద్యార్థుల్లో క్రమశిక్షణ, పట్టుదల ఉంటే ఎలాంటి లక్ష్యాన్నైనా సాధించవచ్చని కీర్తి నిరూపించిందని కొనియాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ఆమె విజయం స్ఫూర్తిదాయకమని, కష్టపడి చదివితే అవకాశాలు వాటంతట అవే వస్తాయని తెలిపారు. కీర్తి ముమ్ముందు ఉన్నత చదువుల్లో మరిన్ని విజయాలు సాధించి తల్లి దండ్రులకు, గురువులకు, గ్రామానికి, మండలానికి మరింత మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. అనంతరం కీర్తిని శాలువాతో సత్కరించి, పైచదువుల నిమిత్తం నగదు బహుమతిని అందజేశారు.

### కదిలించిన పూరి గుడిసె.. వెంటనే ఇల్లు మంజూరు చేయించిన వైనం!

దేశస్థాయిలో ర్యాంకు సాధించిన కీర్తి కుటుంబం ఇప్పటికీ చిన్న పూరి గుడిసెలోనే నివసిస్తుండటం అక్కడికి వచ్చిన నాయకులను కదిలించింది. దీంతో మాజీ ఎంపీపీ జల్లిపల్లి శ్రీరామమూర్తి వెంటనే స్పందించి, ఎమ్మెల్యే జారే ఆదినారాయణకు చరవాణి ద్వారా విషయం తెలియజేశారు. కీర్తి సాధించిన ఘన విజయాన్ని, ఆ కుటుంబం నివసిస్తున్న పూరి గుడిసె పరిస్థితిని వివరించి, వారికి తక్షణమే ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరారు. దీనిపై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందిస్తూ, ఆ కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. అడిగిన వెంటనే మానవత్వంతో స్పందించిన ఎమ్మెల్యేకు నాయకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సన్మాన కార్యక్రమంలో అశ్వారావుపేట మున్సిపల్ కౌన్సిలర్ డాక్టర్ ఉదయజ్యోతి, మాజీ ఎంపీపీ జల్లిపల్లి శ్రీరామమూర్తి, కాసాని చంద్రమోహన్, కాసాని పద్మ, భూక్య ప్రసాదరావు, జక్కుల రాంబాబు, సంక ప్రసాద్, చిన్నంశెట్టి వెంకట నరసింహం, జజ్జూరపు శ్రీరామమూర్తి, సత్యవరపు సంపూర్ణ, నవీన్, మోటూరి మోహన్, బన్ను, కాటూరి నాగేశ్వరరావు, కలపాల మంగరాజు, చందా కుమారస్వామి, మద్దాల రమణయ్య, కౌలూరి నరేష్, కాటూరి చిలకయ్య, యడ్లపల్లి ఏసుబాబు, కోటేశ్వరరావు తదితరులు పాల్గొని కీర్తిని అభినందించారు.

Edited Printed Published and Owned by SOYINENI MAHESH, **RNI Reg no. APTEL/2001/5268** printed at m/s Ganesh Printers Ramantapur Hyderabad, Published at m/s Bavani Publication Trust Plot No C-1/2c idl Uppal hydrabad-500039 Chieff Editor : S.Mahesh, 94946 59622, office : 8309979541, Admn office: 1-7-334 2nd floor Musherabad Hydrabad -500020